


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 305 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు మంగళవారం 7 జూలై 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :305 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : ONGOLE TUE 7 JULY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

## జకార్తాలో మోదీకి అరుదైన గౌరవం..
## స్వయంగా వచ్చి ఆహ్వానించిన ఇండోనేషియా అధ్యక్షుడు

- ఇండోనేషియాకు చేరిన ప్రధాని మోదీ
- స్వయంగా వచ్చి ఆహ్వానించిన అధ్యక్షుడు ప్రబోవో
- యుద్ధ విమానాలతో మోదీ విమానానికి ఎస్కార్ట్
- ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంపై చర్చలు
- ప్రంబనన్ ఆలయ సముదాయం సందర్శించనున్న మోదీ
- రక్షణ, వాణిజ్య సహకార విస్తరణపై దృష్టి

- మిగతా 2లో





## రూ.70 వేలు లంచం.. ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా చిక్కిన చేర్యాల తహసీల్దార్

- సిద్దిపేట జిల్లాలో లంచం తీసుకుంటూ పట్టుబడ్డ తహసీల్దార్
- చేర్యాల తహసీల్దార్ దిలీప్ నాయక్‌ను అరెస్ట్ చేసిన ఏసీబీ అధికారులు
- నాలా కన్వర్షన్ కోసం రూ.70,000 డిమాండ్ చేసినట్లు ఆరోపణ

పెన్ పవర్ డెస్క్:సిద్దిపేట జిల్లాలో ఒక ప్రభుత్వ అధికారి లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. చేర్యాల తహసీల్దార్‌గా విధి నిర్వహణలో ఉన్న కొర్రా దిలీప్ నాయక్, రూ.70,000 లంచం స్వీకరిస్తుండగా ఏసీబీ అధికారులు సోమవారం

- మిగతా 2లో



## మైక్రోసాఫ్ట్‌లో భారీ లేఆఫ్‌లు.. 4,800 ఉద్యోగాల కోత..!

పెన్ పవర్ డెస్క్:అంతర్జాతీయ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ సంస్థ భారీ లేఆఫ్‌లు ప్రకటించింది. తమ సంస్థలో 4,800 మంది ఉద్యోగులను తొలగించనుంది. ఇది ఆ కంపెనీ ప్రపంచ వ్యాప్త ఉద్యోగుల్లో 2.1 శాతం

- మిగతా 2లో

## ఏపీలో కాగ్నిజెంట్.. విశాఖ ఐటీ సెజ్‌కు కేంద్రం ఆమోదం

- విశాఖలో కాగ్నిజెంట్ ఐటీ సెజ్‌కు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్
- మధురవాడలో 8.98 హెక్టార్ల విస్తీర్ణంలో దీని ఏర్పాటు
- తెలంగాణలో రెండు సెజ్‌ల ప్రతిపాదనలను వెనక్కి తీసుకున్న సంస్థ
- ఈ ప్రాజెక్ట్‌తో భారీగా ఉద్యోగాలు వస్తాయని అంచనా
- సెజ్‌ను ఇన్‌ల్యాండ్ కంటైనర్ డిపోగా ప్రకటించిన కేంద్రం

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లో ఐటీ రంగాన్ని పరుగులు పెట్టించే కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రముఖ టెక్నాలజీ సంస్థ కాగ్నిజెంట్ టెక్నాలజీ

- మిగతా 2లో




## నేడు,రేపు కడప జిల్లాలో పర్యటించనున్న జగన్

- నేడు ఉదయం 11.30 గంటలకు పులివెందుల చేరుకోనున్న జగన్
- నేడు రాత్రికి పులివెందులలోనే బస
- రేపు ఇడుపులపాయలో వైఎస్సార్ జయంతి కార్యక్రమంలో పాల్గొననున్న జగన్

పెన్ పవర్ డెస్క్:వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ రేపటి నుంచి రెండు రోజుల పాటు కడప జిల్లాలో పర్యటించనున్నారు. పార్టీ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం... రేపు ఉదయం 11.30 గంటలకు

- మిగతా 2లో






## ఆర్టీజీ కేంద్రం నుంచి ఇక 24 గంటల సేవలు...
### సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

- ప్రజా సమస్యలపై రియల్ టైమ్‌లో స్పందించాలని అధికారులకు సీఎం ఆదేశం
- పీజీఆర్ఎస్ కింద పెండింగ్ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి
- పట్టణ ప్రాంతాల్లో జీరో వేస్ట్ లక్ష్యంగా మూడు నెలల్లో చెత్త తొలగింపు
- గంజాయిపై ఉక్కుపాదం మోపాలి, మహిళల భద్రతకు పెద్దపీట
- మారుమూల గ్రామాల్లో కమ్యూనికేషన్ టవర్ల ఏర్పాటుకు కార్యాచరణ

పెన్ పవర్ డెస్క్:ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, సమస్యలపై రియల్ టైమ్‌లోనే స్పందన ఉండాలని, ప్రభుత్వ సేవల్లో వేగాన్ని పెంచాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ఐదు రోజుల జిల్లాల పర్యటన ముగించుకుని అమరావతికి చేరుకున్న ఆయన, సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ (ఆర్టీజీ) కేంద్రంలో ఉన్నతాధికారుల తో సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. పురపాలక, పంచాయితీరాజ్, హోం, ఎక్సైజ్ వంటి కీలక శాఖల పనితీరు, ప్రజా సేవల్లో నాణ్యతపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. వేగంగా స్పందించగలిగితేనే పౌరులకు మెరుగైన సేవలు అందించగలమని, పాలనలో జవాబుదారీతనం పెరుగుతుందని ఆయన అన్నారు.రియల్ టైమ్ గవర్నెన్స్ కేంద్రం నుంచి ప్రజలకు వాస్తవ సమయంలోనే స్పందన అందాలని చంద్రబాబు స్పష్టం చేశారు. విశాఖ సముద్ర తీరంలో

- మిగతా 2లో

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

## విశాఖలో 'బే సిటీ'..
## అమరావతి, తిరుపతిలో స్పోర్ట్స్ సిటీలు:
## అధికారులకు చంద్రబాబు దిశానిర్దేశం

విశాఖ, అమరావతి, తిరుపతి ఎకనామిక్ రీజియన్ల అభివృద్ధిపై సమీక్ష




- ఏపీ సమగ్రాభివృద్ధికి త్రైపాక్షిక వ్యూహం
- విశాఖ, అమరావతి, తిరుపతి కేంద్రాలుగా రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ప్రణాళిక
- 6 నెలల్లో అమరావతి, తిరుపతి రీజియన్ల మాస్టర్ ప్లాన్ రూపకల్పనకు ఆదేశం
- మూడు రీజియన్లలో ప్రైవేట్ భాగస్వామ్యంతో స్పోర్ట్స్ సిటీల ఏర్పాటు



"రాష్ట్రంలో అందుబాటులో ఉన్న వనరులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవడం ద్వారానే సమగ్రాభివృద్ధి సాధ్యం.

– సీఎం చంద్రబాబు నాయుడు

### 51.88 చ.కి.మీ. విస్తీర్ణంలో 'వైజాగ్ బే సిటీ' అభివృద్ధికి కార్యాచరణ

**ఆరు నెలల్లో మాస్టర్ ప్లాన్‌లు**

**విశాఖ ఎకనామిక్ రీజియన్ ప్రణాళిక ఇప్పటికే ఆవిష్కరించగా, రాబోయే ఆరు నెలల్లో అమరావతి, తిరుపతి రీజియన్లకు కూడా మాస్టర్ ప్లాన్‌లు సిద్ధం చేయాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఈ ముసాయిదా ప్రణాళికలను ప్రజలు, ప్రజాప్రతినిధుల ముందు ఉంచి, వారి అభిప్రాయాలు స్వీకరించిన తర్వాతే తుదిరూపు ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా, ప్రతి జిల్లాకు రెండు నెలల్లోగా 'డిస్ట్రిక్ట్ ఎకనమిక్ ప్రొఫైల్' రూపొందించాలని స్పష్టం చేశారు. జిల్లాల వారీగా ఉన్న వనరులు, అవకాశాలను గుర్తించి అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్లకు నిర్దేశించారు.**

పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలో అందుబాటులో ఉన్న వనరులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవడం ద్వారానే సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. విశాఖ, అమరావతి, తిరుపతి కేంద్రాలుగా ఏర్పాటు చేసిన మూడు ఎకనామిక్ రీజియన్ల అభివృద్ధిపై సోమవారం సచివాలయంలో ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.

ఉద్యాన పంటలతో కడప జిల్లా లింగాల మండలం సాధించిన అద్భుత ప్రగతిని స్ఫూర్తిగా తీసుకుని, మొత్తం రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందిన ప్రాంతాలను తలదన్నేలా, లింగాల మండలంలో ప్రజల తలసరి ఆదాయం రూ. 7.30 లక్షలుగా ఉండటం ఉద్యాన పంటల సత్తాకు నిదర్శనమని సీఎం అన్నారు. తిరుపతి ఎకనామిక్ రీజియన్ (టీఈఆర్) అభివృద్ధికి హార్టికల్చర్ ఒక గ్రోత్ ఇంజిన్‌గా పనిచేస్తుందని, ఈ ప్రాంతంలో 25కు పైగా ఉద్యాన ఉత్పత్తులు సాధించేలా చూడాలని ఆదేశించారు.

**'వైజాగ్ బే సిటీ'.. పర్యాటక సర్క్యూట్‌లు**

విశాఖ ఎకనామిక్ రీజియన్‌లో 51.88 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో 'వైజాగ్ బే సిటీ'ని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. తీరప్రాంత పర్యాటకం, గ్లోబల్ బిజినెస్–ఇన్నోవేషన్, గ్లోబల్ టాలెంట్–ఎలైట్ లివింగ్ అనే మూడు మూలస్తంభాలపై ఈ నగరాన్ని నిర్మించాలని సూచించారు. ఇక్కడ 3,291 ఎకరాల ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని అధికారులు సీఎంకు వివరించారు. రాబోయే మూడు నెలల్లో విశాఖలో లక్ష చదరపు అడుగుల విస్తీర్ణంలో అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్, హోటళ్లు, ఐటీ ప్రాజెక్టులు తీసుకురావాలని లక్ష్యంగా నిర్దేశించారు. అరకు–పాడేరు–విశాఖను ప్రత్యేక పర్యాటక సర్క్యూట్‌గా అభివృద్ధి చేయాలని,

- మిగతా 2లో

" రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం – మూడు రీజియన్లు, ఒక లక్ష్యం: స్వర్ణాంధ్ర 2047 "



## నా రక్తంలోనే కాషాయం ఉంది
### పేర్ని నాని విమర్శలకు మంత్రి సత్యకుమార్ యాదవ్ కౌంటర్!

- చెట్టు పేరు చెప్పుకుని కాయలమ్ముకునే వ్యక్తి పేర్ని నాని అని సత్యకుమార్ ఎద్దేవా
- తాను పదవుల కోసం ఆశపడే వ్యక్తి కాదని వ్యాఖ్య
- జగన్ ప్రజా వ్యతిరేక విధానాలపైనే తన పోరాటమన్న మంత్రి

- మిగతా 2లో



## ఖరీదైన ఇళ్ల విక్రయాల్లో హైదరాబాద్ టాప్..
### బెంగళూరు, చెన్నై వెనక్కి!

- దక్షిణాదిలో రూ.11,246 కోట్లకు చేరిన లగ్జరీ గృహాల విక్రయాలు
- ఈ అమ్మకాలలో రూ.8,562 కోట్లతో హైదరాబాద్ అగ్రస్థానం
- బెంగళూరు, చెన్నై నగరాలను అధిగమించిన భాగ్యనగరం
- రూ.10 కోట్లకు హైదరాబాద్‌లో అత్యధికంగా 6,210 చదరపు అడుగుల స్థలం
- ఐటీ, వ్యాపార రంగాల అభివృద్ధే ఈ డిమాండ్‌కు కారణమని నివేదిక వెల్లడి

- మిగతా 2లో

## రావణ్‌తో వైసీపీకి ఎలాంటి సంబంధాలు లేవు

- కక్ష సాధింపులకు పోలీసులను ప్రభుత్వం వాడుకుంటోందన్న అంబటి
- సాధారణ యూట్యూబర్ రావణ్‌పై దేశద్రోహం చట్టాలను ప్రయోగించారని మండిపాటు
- రావణ్‌కు న్యాయ సహాయం అందిస్తామని వెల్లడి

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లో అధికార కూటమి ప్రభుత్వం పోలీసు యంత్రాం గాన్ని వాడుకుంటూ ప్రతిపక్షాలే లక్ష్యంగా రాజకీయ కక్ష సాధింపులకు

- మిగతా 2లో



## ఒక్కటి కూల్చితే.. వంద కడతాం
## హైడ్రా నోటీసులపై అక్బరుద్దీన్ ఒవైసీ సంచలన వ్యాఖ్యలు!

- ఫాతిమా కాలేజ్ పేరుతో తమను భయపెట్టాలని చూస్తున్నారన్న అక్బరుద్దీన్
- తాము ఎలాంటి అవినీతికి పాల్పడలేదన్న ఎంఐఎం ఎమ్మెల్యే
- పేదల కోసం వంద విద్యాసంస్థలు నిర్మిస్తామని వ్యాఖ్య

- మిగతా 2లో



# ఏపీలో కాగ్నిజెంట్.. విశాఖ ఐటీ సెజ్‌కు కేంద్రం ఆమోదం

- మొదటి పేజి తరువాయి
సొల్యూషన్స్.. విశాఖపట్నంలో ఐటీ/ఐటీఈఎస్ ప్రత్యేక ఆర్థిక మండలి (సెజ్) ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం నుంచి అధికారిక అనుమతులు పొందింది. ఈ మేరకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ జూన్ 25నే తుది నోటిఫై చేసింది.
విశాఖపట్నం రూరల్ మండలం పరిధిలోని ఐటీ-మధురవాడ-2 ప్రాంతంలో 8.98 హెక్టార్ల విస్తీర్ణంలో ఈ సెజ్‌ను ఏర్పాటు చేయనున్నారు. దీనికి సంబంధించి జూన్ 11న కాగ్నిజెంట్ సంస్థకు లెటర్ ఆఫ్ అప్రూవల్ కూడా జారీ అయింది. సెజ్ చట్టం ప్రకారం డెవలప్‌మెంట్ కమిషనర్ నేతృత్వంలో ఒక అప్రూవల్ కమిటీని కూడా ఏర్పాటు చేశారు. కస్టమ్స్ కార్యకలాపాలను సులభతరం చేసేందుకు ఈ సెజ్‌ను 'ఇన్‌ల్యాండ్ కంటైనర్ డిపో'గా కూడా ప్రకటించడం విశేషం.కొన్ని నెలల క్రితం, ఫిబ్రవరిలో, తెలంగాణలోని నానక్‌రామ్‌గూడ, ఆదిభట్లలో రెండు ఐటీ సెజ్‌ల ప్రతిపాదనలను కాగ్నిజెంట్ వెనక్కి తీసుకుంది. ఆ తర్వాత ఇప్పుడు విశాఖలో భారీ ప్రాజెక్ట్‌కు అనుమతులు సాధించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ ప్రాజెక్ట్‌తో సుమారు రూ.1,580 కోట్ల పెట్టుబడి, దాదాపు 8,000 ఉద్యోగాల కల్పన జరుగుతుందని అంచనా. దశలవారీగా పూర్తిస్థాయి క్యాంపస్‌ను అభివృద్ధి చేయనుండగా, విశాఖపట్నం ఐటీ స్వరూపాన్ని ఈ ప్రాజెక్ట్ సమూలంగా మార్చనుందని నిపుణులు భావిస్తున్నారు.

# ఎడిటర్ వ్యూ

## కేంద్ర కేబినెట్ విస్తరణకు బ్రేక్...

**న్యూఢిల్లీ, జూలై 6 (న్యూస్ పల్స్):** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కావడానికి ముందే కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ ప్రధాని నరేంద్ర మోదీ చేస్తారని జోరుగా ప్రచారం జరిగింది. మోదీ తన టీమ్‌ను పూర్తిస్థాయిలో మార్చేస్తారని, పనితీరు సరిగ్గా లేని మంత్రులను తొలగించి కొత్త ముఖాలకు, ముఖ్యంగా ఎన్డీయే కూటమి భాగస్వామ్య పక్షాలకు పెద్దపీట వేస్తారని అనుకున్నారు. అయితే, శనివారం కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు వర్షాకాల సమావేశాల అధికారిక షెడ్యూల్‌ను ప్రకటించడంతో.. ఢిల్లీ పొలిటికల్ సమీకరణాలు ఒక్కసారిగా మారిపో యాయి. పార్లమెంట్ వేదికగా అత్యంత కీలకమైన సెషన్ నడవబోతున్న తరుణంలో.. ఈ లోపు క్యాబినెట్ విస్తరణ చేపట్టే సాహసం ప్రధాని మోదీ చేయడం లేదని, ఈ మార్పు చేర్పుల ప్రక్రియను ఆయన వ్యూహాత్మకంగా వాయిదా వేశారని క్లారిటీ వచ్చిందికేంద్ర కేబినెట్ మార్పుచేర్పుల వాయిదా వెనుక ఒక పక్కా పొలిటికల్ టైమింగ్ దాగి ఉందని తెలుస్తోంది. జూలై 20 నుండి ప్రారంభం కానున్న సమావేశాల ముందుకు ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకమైన, వివాదాస్పదమైన రాజ్యాంగ సవరణ బిల్లులను తీసుకురాబోతోంది. ముఖ్యంగా పీఎం, సీఎంల ఆటోమేటిక్ డిస్క్వాలిఫికేషన్‌కు సంబంధించిన 130వ రాజ్యాంగ సవరణ బిల్లు పై ఏర్పాటైన జాయింట్ పార్లమెంటరీ కమిటీ జూలై 17న తన నివేదికను సమర్పించనుంది. దీనితో పాటు వన్ నేషన్ -- వన్ ఎలక్షన్ బిల్లుపై కూడా ఉభయ సభల్లో వాడివేడి చర్చలు జరగనున్నాయి. ఇలాంటి అత్యంత సంక్లిష్టమైన చట్టాలు పాస్ కావాల్సిన సమయంలో క్యాబినెట్‌ను కదిలిస్తే.. ప్రయారిటీ మారిపోతుందని అనుకుంటున్నారు.పార్లమెంట్ సమావేశాలు ముగిసిన తర్వాత, ఆగస్టు చివరి వారంలో లేదా సెప్టెంబర్ మొదటి వారంలో ఈ మెగా క్యాబినెట్ విస్తరణ , బిజెపి సంస్థాగత మార్పులు ఏకకాలంలో జరిగే అవకాశం ఉంది. ఇటీవల జరిగిన కొన్ని పరిణామాలు కూడా క్యాబినెట్ విస్తరణపై మరింత పకడ్బందీగా కసరత్తు చేయాల్సిన అవసరాన్ని ప్రధానికి గుర్తుచేశాయి జూన్ చివరి వారంలో ప్రధాని మోదీ.. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో భేటీ అవ్వడం, ఆ తర్వాత వివిధ శాఖల కార్యదర్శులతో వికసిత్ భారత్ రోడ్‌మ్యాప్‌పై సుదీర్ఘ సమీక్షలు నిర్వహించడం వెనుక.. ఏ ఏ మంత్రుల పనితీరు ఎలా ఉందో స్వయంగా నివేదికలు తెప్పించుకోవడానికేనని స్పష్టమవుతోంది. కూటమి ప్రభుత్వ మనుగడ, రాబోయే రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల సమీకరణాలను బ్యాలెన్స్ చేయాల్సి ఉన్నందున.. తొందరపడి నిర్ణయాలు తీసుకోవడం కంటే, పూర్తి స్థాయి నివేదికలతో సెప్టెంబర్‌లో రంగంలోకి దిగడమే ఉత్తమమని ప్రధాని డిసైడ్ అయ్యారు.ప్రధాని నరేంద్ర మోదీ కేంద్ర మంత్రివర్గ మార్పులపై వెనక్కి తగ్గలేదు, కేవలం సమయాన్ని మాత్రమే మార్చారు. వర్షాకాల సమావేశాల రూపంలో విపక్షాల నుండి రాబోయే పొలిటికల్ తుఫానును సమర్థవంతంగా ఎదుర్కొని, తమకు కావలసిన కీలక బిల్లులను పార్లమెంట్‌లో గట్టెక్కించుకోవడమే ప్రస్తుతానికి మోదీ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత. ఆ తర్వాతే.. సెప్టెంబర్ వేదికగా 'టీం మోదీ' లోకి సరికొత్త భారీ మార్పులు, భారీ చేర్పులు ఉండబోతున్నాయనేది ఢిల్లీ వర్గాల అంచనా.

## ఆర్టీజీ కేంద్రం నుంచి ఇక 24 గంటల సేవలు...

- మొదటి పేజి తరువాయి
బోటు మునిగి మత్స్యకారులు గల్లంతైన ఘటనను ఉదాహరణగా చూపుతూ, ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో వివిధ ప్రభుత్వ విభాగాలు ఎంత తక్షణమే సమన్వయంతో స్పందించాయన్నదే కీలకమని అన్నారు.
ప్రభుత్వ యంత్రాంగం మధ్య సమన్వయం కోసం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) ఆధ్వర్యంలో తరచూ మల్టీ డిపార్ట్‌మెంట్ కోఆర్డినేషన్ సమావేశాలు జరగాలని సూచించారు. ఆర్టీజీ కేంద్రం 24 గంటలూ ప్రజలకు సేవలందించేలా పటిష్ఠమైన చర్యలు చేపట్టాలని నిర్దేశించారు."ఏఐ మెథడాలజీ ద్వారా చిత్తూరు జిల్లాలో సంతృప్తి స్థాయి నమోదు చేస్తున్నాం. అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేయడం వల్ల ప్రజాభిప్రాయం నేరుగా తెలుసుకునే అవకాశం ఉంటుంది. నియోజకవర్గ స్థాయిలో 'లాస్ట్ మైల్ గవర్నెన్స్' ప్రజలకు అందాలి. రాష్ట్ర అభివృద్ధి, ప్రజాపాలనలో పొలిటికల్ మేనేజ్‌మెంట్, బ్యూరోక్రటిక్ యాక్షన్ సమపాళ్లలో ఉండాలి," అని ముఖ్యమంత్రి విశ్లేషించారు.

**పీజీఆర్ఎస్ పరిష్కారానికి యాక్షన్ ప్లాన్**

పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సీఎం చంద్రబాబు గట్టిగా ఆదేశించారు. వివిధ కేటగిరీలు, శాఖలకు చెందిన పీజీఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి ఒక పక్కా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను ఆర్థిక, ఆర్థికేతర అంశాలుగా విభజించి, ప్రాధాన్యతా క్రమంలో పరిష్కారం చూపాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఫలితాలు కనిపించేలా కలెక్టర్లు, ఉన్నతాధికారులు పూర్తి బాధ్యత తీసుకోవాలని స్పష్టం చేశారు.

**పట్టణాల్లో 'జీరో వేస్ట్' లక్ష్యం**

రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో పేరుకుపోయిన 23 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను రాబోయే మూడు నెలల్లోగా యుద్ధప్రాతిపదికన తొలగించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో 'జీరో వేస్ట్' సాధించడమే మన లక్ష్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ బృహత్కార్యంలో ప్రజాప్రతినిధులు కూడా భాగస్వాములై శ్రద్ధ పెట్టాలని కోరారు. క్షేత్రస్థాయిలో తాగునీరు, వ్యర్థాల సేకరణకు స్వచ్ఛ రథాలు, ఇంటింటికీ చెత్త సేకరణ వంటి కార్యక్రమాలపై నిర్దిష్ట ప్రామాణిక కార్యాచరణ విధానం జారీ చేయాలని అధికారులను ఆదేశించారు.

## రావణ్‌తో వైసీపీకి ఎలాంటి సంబంధాలు లేవు

- మొదటి పేజి తరువాయి
పాల్పడుతోందని వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వైసీపీ నేతలతో పాటు సోషల్ మీడియా యాక్టివిస్టులు, రాజకీయ విశ్లేషకులను భయభ్రాంతులకు గురిచేసేందుకే అక్రమ కేసులు, అరెస్టుల పర్వానికి తెరలేపారని ఆయన మండిపడ్డారు.వివాదాస్పద యూట్యూబర్ రావణ్ (జోసెఫ్), కేవీఆర్ వంటి వారికి తమ వైసీపీతో ఎలాంటి ప్రత్యక్ష సంబంధాలు లేవని అంబటి స్పష్టం చేశారు. అయినప్పటికీ ఒక సాధారణ యూట్యూబర్‌పై దేశద్రోహం, 'ఉపా' వంటి కఠిన చట్టాలను ప్రయోగించడం ప్రభుత్వ దురహంకారానికి నిదర్శనమన్నారు. చట్ట పరిధి దాటి ప్రవర్తిస్తే చర్యలు తీసుకోవచ్చు కానీ, దారుణమైన సెక్షన్లు పెట్టడం ఏంటని ప్రశ్నించారు.రావణ్‌ను శారీరకంగా అంతమొందించే ప్రయత్నాలు కూడా జరిగాయని అంబటి సంచలన ఆరోపణ చేశారు. ఈ కేసులో పిఠాపురం కోర్టుతో పాటు పలు న్యాయస్థానాలు రావణ్‌కు అనుకూలంగా తీర్పులు ఇచ్చినా ప్రభుత్వం తన మొండి వైఖరిని మార్చుకోవడం లేదన్నారు. రావణ్ తమ పార్టీ వ్యక్తి కాకపోయినప్పటికీ, బాధితుడిగా అతనికి వైసీపీ తరఫున అవసరమైన పూర్తి న్యాయ సహాయాన్ని అందిస్తామని ప్రకటించారు.కేవీఆర్ అరెస్టు వ్యవహారంలో ఏపీ పోలీసులు కనీస చట్టపరమైన నిబంధనలు పాటించలేదని... అందుకే దౌర్జన్యంగా ప్రవర్తించిన ఏపీ పోలీసులపై ఏకంగా తెలంగాణ పోలీసులు కేసు నమోదు చేయాల్సి వచ్చిందని గుర్తుచేశారు. రాష్ట్రంలో సోషల్ మీడియాపై అధికారిక దౌర్జన్యకాండ సాగుతోందని అంబటి విమర్శించారు. కూటమి ప్రభుత్వానికి అనుకూలంగా ఉండే కొందరు వ్యక్తులు అత్యంత అసభ్య పదజాలంతో ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నా... వారిపై పోలీసులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని, చట్టం అందరికీ ఒకేలా ఎందుకు వర్తించడం లేదని నిలదీశారు.

# విశాఖలో 'బే సిటీ'.. అమరావతి, తిరుపతిలో స్పోర్ట్స్ సిటీలు

- మొదటి పేజి తరువాయి
సూర్యలంక బీచ్‌కు మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలోని మూడు ప్రధాన నగరాల్లో ప్రైవేట్ భాగస్వామ్యంతో అంతర్జాతీయ స్థాయి స్పోర్ట్స్ సిటీలు ఏర్పాటు చేయాలని కూడా సూచించారు.

**అమరావతి, తిరుపతి రీజియన్ల అభివృద్ధి**

రాష్ట్ర జనాభాలో 32 శాతం, భౌగోళికంగా 33 శాతం విస్తరించి ఉన్న అమరావతి ఎకనామిక్ రీజియన్ (ఏఈఆర్) అభివృద్ధికి విస్తృత అవకాశాలున్నాయని అధికారులు తెలిపారు. మొత్తం 9 జిల్లాల పరిధిలోని ఈ రీజియన్‌లో ఆక్వా, పామాయిల్, కోకో ఉత్పత్తులతో పాటు కొల్లేరు సరస్సును అభివృద్ధికి వినియోగించుకోవాలని సీఎం సూచించారు. మరోవైపు, విశాఖ, అమరావతి రీజియన్లతో పోటీపడేలా తిరుపతి ఎకనామిక్ రీజియన్‌ను అభివృద్ధి చేయాలని చంద్రబాబు ఆకాంక్షించారు. ఖనిజ సంపద, పుణ్యక్షేత్రాలు, విద్యాసంస్థలు, పర్యాటక ప్రాంతాలతో టీఈఆర్‌కు ఎన్నో అనుకూలతలు ఉన్నాయన్నారు. శ్రీసిటీ, ఓర్వకల్లు, కొప్పర్తి పారిశ్రామికవాడలను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. స్పేస్, ఏరోస్పేస్, డిఫెన్స్, డ్రోన్స్, పునరుత్పాదక ఇంధనం, ఆటోమొబైల్, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి రంగాల్లో పెట్టుబడులకు ఈ ప్రాంతం స్వర్గధామం కావాలన్నారు.స్వర్ణాంధ్ర 2047 విజన్‌లో భాగంగా రాష్ట్రాన్ని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చే లక్ష్యంలో టీఈఆర్ వాటాను 0.90 ట్రిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు సీఎంకు వివరించారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి మూడు రీజియన్ల పురోగతిపై సమీక్ష నిర్వహిస్తానని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, మూడు రీజియన్ల ప్రత్యేక అధికారులు ముఖేష్ కుమార్ మీనా, సురేశ్ కుమార్, యువరాజ్ పాల్గొన్నారు.

## జకార్తాలో మోదీకి అరుదైన గౌరవం.. స్వయంగా వచ్చి ఆహ్వానించిన ఇండోనేషియా అధ్యక్షుడు

మూడు దేశాల పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం ఇండోనేషియా రాజధాని జకార్తాకు చేరుకున్నారు. రెండు రోజుల పర్యటన కోసం అక్కడి చేరుకున్న ఆయనకు ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో స్వయంగా విమానాశ్రయానికి వచ్చి స్వాగతం పలకడం విశేషం. ఇరు దేశాల మధ్య ఉన్న సన్నిహిత సంబంధాలకు ప్రతీకగా ఈ ప్రత్యేక ఆతిథ్యాన్ని భావిస్తున్నారు.భారత ప్రధాని ప్రయాణిస్తున్న ప్రత్యేక విమానం ఇండోనేషియా గగనతలంలోకి ప్రవేశించిన వెంటనే ఆ దేశ వైమానిక దళానికి చెందిన యుద్ధ విమానాలు ఎస్కార్ట్ చేశాయి. జకార్తా విమానాశ్రయంలో సంప్రదాయ ఇండోనేషియా నృత్య ప్రదర్శనలతో మోదీకి ఆత్మీయ స్వాగతం లభించింది.ఈ పర్యటనలో మోదీ అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటోతో ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. భారత్-ఇండోనేషియా సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడం, వాణిజ్యం, రక్షణ, సముద్ర భద్రత, పెట్టుబడులు, సాంకేతిక రంగాల్లో సహకారాన్ని విస్తరించడంపై ఇరువురు నేతలు చర్చించనున్నారు.పర్యటనకు ముందు విడుదల చేసిన ప్రకటనలో 2018లో భారత్-ఇండోనేషియా సంబంధాలను సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యంగా అభివృద్ధి చేశామని మోదీ గుర్తు చేశారు. ఈ భాగస్వామ్యం తర్వాత తన తొలి ద్వైపాక్షిక పర్యటన ఇదేనని పేర్కొన్నారు. అలాగే ఈ ఏడాది గణతంత్ర దినోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రబోవో పర్యటనకు కొనసాగింపుగానే ఈ భేటీ జరుగుతోందని తెలిపారు.ఇండోనేషియాలోని భారతీయ ప్రవాసులతో మోదీ సమావేశం కానున్నారు. అలాగే ప్రబోవోతో కలిసి యోగ్యకర్తలోని ప్రసిద్ధ ప్రంబనన్ ఆలయ సముదాయాన్ని సందర్శించనున్నారు. ఈ ఆలయం భారత్-ఇండోనేషియా సాంస్కృతిక బంధానికి ప్రతీకగా నిలుస్తుందని మోదీ పేర్కొన్నారు.ఇటీవలి కాలంలో ఇరు దేశాల మధ్య రక్షణ, సముద్ర భద్రత రంగాల్లో సహకారం మరింత బలపడింది. బ్రహ్మోస్ క్షిపణుల విక్రయం, ఇండో-పసిఫిక్ ప్రాంతంలో సముద్ర భద్రత, సైనిక శిక్షణ, రక్షణ పరిశ్రమల్లో భాగస్వామ్యం విస్తరిస్తోంది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో భారత్-ఇండోనేషియా ద్వైపాక్షిక వాణిజ్యం 24.78 బిలియన్ డాలర్లకు చేరగా, 130కి పైగా భారత కంపెనీలు ఇండోనేషియాలో పెట్టుబడులు పెట్టాయి.ఇండోనేషియా పర్యటన అనంతరం ప్రధాని మోదీ ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లలో పర్యటించనున్నారు.

## ఖరీదైన ఇళ్ల విక్రయాల్లో హైదరాబాద్ టాప్.. బెంగళూరు, చెన్నై వెనక్కి!

దక్షిణ భారతదేశంలోని మూడు ప్రధాన నగరాల్లో అల్ట్రా-లగ్జరీ గృహాల మార్కెట్ సరికొత్త శిఖరాలకు చేరింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో హైదరాబాద్, బెంగళూరు, చెన్నై నగరాల్లో రూ.10 కోట్లు అంతకంటే ఎక్కువ విలువైన 811 విలాసవంతమైన ఇళ్లు అమ్ముడయ్యాయి. వీటి మొత్తం అమ్మకాల విలువ రూ.11,246 కోట్లుగా నమోదైంది. ఈ వివరాలను 'సదరన్ ఇండియా హై-ఎండ్ లగ్జరీ హౌసింగ్' పేరుతో ఇండియా సోథెబైస్ ఇంటర్నేషనల్ రియాల్టీ, సీఆర్ఈ మ్యాట్రిక్స్ సంయుక్తంగా విడుదల చేసిన నివేదిక వెల్లడించింది.ఈ విక్రయాల్లో హైదరాబాద్ నగరం స్పష్టమైన ఆధిక్యంతో అగ్రస్థానంలో నిలిచింది. ఒక్క హైదరాబాద్‌లోనే 625 లగ్జరీ ఇళ్లు అమ్ముడుపోగా, వాటి విలువ రూ.8,562 కోట్లుగా ఉంది. హైదరాబాద్ తర్వాత బెంగళూరులో 128 ఇళ్ల అమ్మకాల ద్వారా రూ.1,957 కోట్లు, చెన్నైలో 58 ఇళ్ల విక్రయాల ద్వారా రూ.727 కోట్ల వ్యాపారం జరిగింది. ఇతర నగరాలతో పోలిస్తే హైదరాబాద్‌లో తక్కువ ధరకే ఎక్కువ స్థలం లభించడం ఈ వృద్ధికి కీలక కారణంగా కనిపిస్తోంది. ఉదాహరణకు, రూ.10 కోట్లతో హైదరాబాద్‌లో సుమారు 6,210 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇల్లు కొనుగోలు చేయగలిగితే, అదే మొత్తానికి చెన్నైలో 4,290 చదరపు అడుగులు, బెంగళూరులో కేవలం 3,930 చదరపు అడుగుల స్థలం మాత్రమే లభిస్తోంది. హైదరాబాద్‌లోని కోకాపేట, బెంగళూరులోని రాజనుకుంటె ప్రాంతాలు అల్ట్రా-ప్రీమియం ప్రాజెక్టులకు హాట్‌స్పాట్‌లుగా నిలిచాయి.ఈ నివేదికపై ఇండియా సోథెబైస్ ఇంటర్నేషనల్ రియాల్టీ సీఈఓ అశ్విన్ చద్దా మాట్లాడుతూ, "దక్షిణ భారతదేశంలోని లగ్జరీ గృహాల మార్కెట్ మూడు విభిన్న నగరాల ప్రత్యేకతలతో రూపుదిద్దుకుంటోంది. అమ్మకాల పరిమాణంలో హైదరాబాద్ అగ్రగామిగా నిలుస్తుండగా, బెంగళూరు వేగవంతమైన వృద్ధి సామర్థ్యాన్ని ప్రదర్శిస్తోంది. మరోవైపు చెన్నై తన పాత, ప్రతిష్ఠాత్మకమైన ప్రీమియం ప్రాంతాలపై ఆధారపడి స్థిరంగా కొనసాగుతోంది," అని వివరించారు.సీఆర్ఈ మ్యాట్రిక్స్ సహ-వ్యవస్థాపకుడు, సీఈఓ అభిషేక్ కిరణ్ గుప్తా మాట్లాడుతూ, ఈ రంగం ఒక కీలక మలుపుకు చేరుకుందని అభిప్రాయపడ్డారు. హైదరాబాద్ మార్కెట్‌కు బలమైన పునాదులు ఉన్నాయని, బెంగళూరు సంప్రదాయ ఉన్నత వర్గాల ప్రాంతాలకు అతీతంగా విస్తరిస్తోందని పేర్కొన్నారు. ప్రతి మార్కెట్‌కు అనుగుణంగా ప్రత్యేకమైన పెట్టుబడి వ్యూహాలు అవసరమని ఆయన సూచించారు. ఈ నగరాలు ఐటీ, వ్యాపార కేంద్రాలుగా వేగంగా వృద్ధి చెందడంతో అధిక నికర విలువ కలిగిన వ్యక్తులు, సంపన్న కొనుగోలుదారులు విశాలమైన, అత్యున్నత సౌకర్యాలున్న గృహాల వైపు మొగ్గుచూపుతున్నారని నివేదిక స్పష్టం చేస్తోంది.

## నేడు,రేపు కడప జిల్లాలో పర్యటించనున్న జగన్

- మొదటి పేజి తరువాయి
జగన్ పులివెందుల చేరుకుంటారు. అనంతరం తన క్యాంప్ కార్యాలయంలో స్థానిక ప్రజలు, నాయకులను కలుసుకుంటారు. అక్కడ 'ప్రజాదర్బార్' నిర్వహించి, ప్రజల నుంచి స్వయంగా వినతులు, సమస్యల అర్జీలను స్వీకరిస్తారు. రాత్రికి అక్కడి నివాసంలోనే బస చేస్తారు. బుధవారం ఉదయం పులివెందుల నుంచి బయలుదేరి 7.30 గంటలకు ఆయన ఇడుపులపాయకు చేరుకుంటారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని పురస్కరించుకుని.. ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద జరిగే ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొంటారు. ఈ సంస్మరణ కార్యక్రమం ముగిసిన అనంతరం జగన్ అక్కడి నుంచి తిరుగుప్రయాణం అవుతారు.

## ఒక్కటి కూల్చితే.. వంద కడతాం
## హైడ్రా నోటీసులపై అక్బరుద్దీన్ ఒవైసీ సంచలన వ్యాఖ్యలు!

సల్కం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మించారంటూ ఫాతిమా ఒవైసీ విద్యాసంస్థలపై హైడ్రా విచారణ జరుపుతున్న నేపథ్యంలో, చాంద్రాయణగుట్ట ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ సంచలన వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ గౌస్‌నగర్‌లోని విద్యా క్యాంపస్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... ఫాతిమా కళాశాల పేరుతో తమను భయపెట్టాలని చూస్తున్నారని, తాము ఎలాంటి అవినీతికి పాల్పడలేదని స్పష్టం చేశారు.తమ విద్యాసంస్థలను కూల్చివేస్తామంటూ వస్తున్న బెదిరింపులకు తలొగ్గే ప్రసక్తే లేదని, వాటిని ఎలా కాపాడుకోవాలో తమకు బాగా తెలుసని అక్బరుద్దీన్ హెచ్చరించారు. "ఒక్క విద్యాసంస్థను కూల్చేస్తే.. పేద ప్రజల కోసం వంద విద్యాసంస్థలను నిర్మించి చూపిస్తాం" అని ఆయన సవాల్ విసిరారు. సంస్థలు ఉన్నా లేకపోయినా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తామన్నారు.ఈ సందర్భంగా సాలార్-ఎ-మిల్లత్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ హోదాలో 366 మంది పేద విద్యార్థుల పేరున రూ.కోటీ 19 లక్షలను ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి, ఉచిత పుస్తకాలను పంపిణీ చేశారు.

## రూ.70 వేలు లంచం..
## ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా చిక్కిన చేర్యాల తహసీల్దార్

- మొదటి పేజి తరువాయి
అరెస్ట్ చేశారు.ఏసీబీ అధికారులు విడుదల చేసిన పత్రికా ప్రకటన ప్రకారం, నాగపురి గ్రామంలోని పలు సర్వే నంబర్లకు సంబంధించి 11 నాలా (వ్యవసాయేతర భూమి మార్పిడి) దరఖాస్తుల ప్రాసెసింగ్ కోసం ఫిర్యాదుదారుడి నుంచి తహసీల్దార్ ఈ లంచం డిమాండ్ చేశారు. జమున కనకమ్మ మరియు ఇతరుల పేర్లపై ఉన్న 30 గుంటల భూమికి సంబంధించిన పనుల నిమిత్తం ఆయన ఈ మొత్తాన్ని తీసుకున్నారు.
సోమవారం మధ్యాహ్నం చేర్యాలలోని తన కార్యాలయంలోనే దిలీప్ నాయక్ లంచం తీసుకుంటుండగా, పక్కా ప్రణాళికతో ఏసీబీ అధికారులు ఆయనను పట్టుకున్నారు. నిందితుడి వద్ద నుంచి లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం దిలీప్ నాయక్‌ను అరెస్ట్ చేసి, హైదరాబాద్‌లోని ఏసీబీ కేసుల విచారణ ప్రత్యేక కోర్టులో హాజరుపరచనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఎవరైనా అధికారులు లంచం డిమాండ్ చేస్తే తమ టోల్-ఫ్రీ నెంబర్ 1064కు సమాచారం అందించాలని ఏసీబీ ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

## నా రక్తంలోనే కాషాయం ఉంది

వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని చేసిన వ్యాఖ్యలపై ఏపీ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, బీజేపీ నేత సత్యకుమార్ యాదవ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈరోజు మీడియాతో మాట్లాడిన ఆయన.. పేర్ని నానిని 'చెట్టు పేరు చెప్పుకొని కాయలు అమ్ముకునే వ్యక్తి'గా అభివర్ణించారు. తాను రాజకీయ లబ్ధి కోసం పార్టీలు మారే అవకాశవాదిని కాదని, తన సిద్ధాంతాలకు కట్టుబడి ఉండే వ్యక్తినని స్పష్టం చేశారు. "నేను పదవుల కోసం ఆశపడే వ్యక్తిని కాదు. నా రక్తంలోనే కాషాయం, బీజేపీ సిద్ధాంతం ఉన్నాయి. సంకీర్ణ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న ఒక మంత్రిగా... ప్రభుత్వంపై చేసే అర్థరహితమైన విమర్శలను చూస్తూ ఊరుకోను" అని సత్యకుమార్ హెచ్చరించారు. వైసీపీ అధినేత జగన్ ను తాను వ్యక్తిగతంగా ఎప్పుడూ దూషించలేదని... ఆయన అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపైనే తన పోరాటమని చెప్పారు. జగన్ ఒక నిలకడ లేని మనిషి అని, రాజధాని విషయంలో ఆయన మాట్లాడుతున్న తీరు చూస్తుంటే కనీస అవగాహన లోపం స్పష్టంగా కనిపిస్తోందని విమర్శించారు. రాజధాని అమరావతి నిర్మాణ పనులు వేగవంతం చేసి, అతి త్వరలోనే పూర్తి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు గణనీయంగా మెరుగయ్యాయని సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఇంకా కొన్ని ప్రాంతాల్లో వ్యవస్థను గాడిలో పెట్టాల్సి ఉందని, దానిపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ప్రజల నుంచి వస్తున్న ప్రతి చిన్న సమస్య, ఫిర్యాదుపై తక్షణమే స్పందిస్తూ తగిన చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

## మైక్రోసాఫ్ట్‌లో భారీ లేఆఫ్‌లు.. 4,800 ఉద్యోగాల కోత..!

- మొదటి పేజి తరువాయి
కావడం గమనార్హం. ఏఐ (కృత్రిమమేధ) పెట్టుబడులు, వ్యయ నియంత్రణపై మరింతగా దృష్టి సారిస్తుండటంతో సిబ్బందిని తగ్గించుకొనేలా చర్యలు చేపట్టినట్లు కథనాలు వస్తున్నాయి. టెక్ దిగ్గజ కంపెనీలైన అమెజాన్, మెటా కూడా ఈ ఏడాది వేలాది ఉద్యోగాల కోతను ప్రకటించాయి. ఈ ఏడాది పెద్ద టెక్నాలజీ కంపెనీల ఏఐ పెట్టుబడులు 700 బిలియన్ డాలర్లను మించవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. రానున్న రోజుల్లో ఉద్యోగాల కోత ఉండొచ్చంటూ మే నెలలోనే మైక్రోసాఫ్ట్ సంకేతాలు ఇచ్చిన విషయం తెలిసిందే. తాజా లేఆఫ్‌ల ప్రభావం మైక్రోసాఫ్ట్‌కు చెందిన గేమింగ్ విభాగం 'ఎక్స్‌బాక్స్'పై అధికంగా పడినట్లు తెలుస్తోంది. శరవేగగంగా మారుతున్న టెక్నాలజీ పరిశ్రమలో వినియోగదారుల అవసరాలకనుగుణంగా ఫలితాలను ఇచ్చే విభాగాలపై తాము మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉందని మైక్రోసాఫ్ట్ ఎగ్జిక్యూటివ్ వైస్‌ప్రెసిడెంట్ అమీ కోల్‌మన్ ఉద్యోగులకు పంపిన ఓ అంతర్గత మెమోలో పేర్కొన్నారు. ఈ భారీ ఉద్యోగాల కోతల వల్ల ఎక్స్‌బాక్స్ విభాగంలోనే 1600కు పైగా ఉద్యోగాలు రద్దవుతాయని సమాచారం.

# అన్నివర్గాల ప్రజలు ఆరోగ్యంగా జీవించాలి

-వైసిపి వారైనా సరే వైద్యసహాయం అందిస్తున్నా

-40వ సారి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

-కందుకూరు అర్బన్ పరిధిలో 37మందికి - 20,48,465 రూపాయలు సహాయం





**కందుకూరు పెన్ పవర్, జూలై 6:**

అన్ని వర్గాల ప్రజలు ఆరోగ్యంగా జీవించాలన్నదే కూటమి ప్రభుత్వం లక్ష్యమని, అందుకోసం ఎంత ఖర్చు అయినా పెట్టడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వెనుకాడటం లేదని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. కందుకూరు అర్బన్ పరిధిలోని 37 మంది లబ్ధిదారులకు 20.48 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను టిడిపి కార్యాలయంలో సోమవారం ఆయన అందజేశారు. ముందుగా బాబు జగజీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే, పలువురు నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కందుకూరు పట్టణానికి చెందిన ఒక వైసీపీ నాయకుడి తండ్రికి ఆరోగ్యం బాగలేకపోతే, ఇటీవల 4 లక్షల రూపాయల ఎల్ ఓ సి ఇచ్చి వైద్య సహాయం అందించాం. ప్రతిపక్ష పార్టీలో ఇంతకుముందు చాలా మందికి ఇలాగే సహాయం చేశాం. సహాయం అందుకున్నాక వారి మనసు మారి, మా ప్రభుత్వానికి మద్దతు ఇస్తారని ఆశిస్తున్నాం. కందుకూరు అర్బన్ పరిధిలో ఇప్పటివరకు 306 మందికి 2 కోట్ల 70 లక్షల రూపాయలు అందజేయడం జరిగింది. నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు 1525 మంది పేదలకు అక్షరాలా 11 కోట్ల 74 లక్షలు సహాయం అందించామని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. చేతిలో రూపాయి లేని నిరుపేదలు, అప్పులు తెచ్చి వైద్యం చేయించుకున్న వారు, చికిత్స తర్వాత కూడా వ్యాధులతో బాధపడుతున్న వారు.... ఈరోజు చెక్కులు చేతికి అందుకోగానే, వారికి కొండంత ధైర్యం వచ్చినట్లు అయ్యింది. కష్టాల్లో ఉన్న తమకు ఆసరాగా నిలవడాన్ని తమ జీవితాంతం మరిచిపోమని లబ్ధిదారులు చెబుతూ.... కూటమి ప్రభుత్వానికి, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కి పదేపదే కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ మాజీ అధ్యక్షుడు కంద్రా మాల్యాద్రి, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, అన్న క్యాంటీన్ చైర్మన్ ఉన్నం కొండలరావు, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, రాష్ట్ర ముస్లిం మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, నియోజకవర్గ ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షురాలు పువ్వాడి మౌనిక, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ మున్నా, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు ముచ్చు వేణు, పార్టీ నాయకులు కూనం నరేంద్ర, యర్రా ముసలయ్య, తల్లపనేని రవి, చుండూరి శ్రీను, పులి నాగరాజు, అత్తింటి శివకృష్ణ, ముప్పవరపు వేణు, కోటపూరి శ్రీను, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
MARKAPURAM మార్కాపురం
మార్కాపురం - ప్రకాశం

# ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి





**గిద్దలూరు పెన్ పవర్ జులై 6**

గిద్దలూరు పట్టణంలోని పాండురంగా రెడ్డి నగర్ పరిధిలోని 195 వ బూత్‌లో జరుగుతున్న ఎస్ఐఆర్ (సర్) కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా కార్యక్రమం నిర్వహణ , బి ఎల్ ఓ బి ఎల్ ఏ లు అధికారుల పనితీరును ఎమ్మెల్యే పరిశీలించారు. ప్రతి అర్హులైన ఓటరుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని, సర్ కార్యక్రమాన్ని పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. బూత్ నందు సర్ కార్యక్రమంలో లోని వారి పనితీరుని కలెక్టర్ తో మాట్లాడారు. ప్రజలు తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకొని ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు ఈ తనిఖీ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ముందుగానే గుర్తిస్తే చిన్నారులు వైకల్యం బారిన పడకుండా రక్షించుకోవచ్చు

– ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రపంచ స్థాయి వైద్య సేవలు – జిల్లా కలెక్టర్ రాజాబాబు



**క్రైమ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు జూలై 06**

చిన్నారుల్లో వైకల్యాలను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స అందిస్తే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ ఎ. రాజాబాబు అన్నారు. సోమవారం ఒంగోలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (జీజీహెచ్)లోని జిల్లా ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ ( డిఇఐసి) లో ఒమేగా రిహాబ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎ. రాజాబాబు మాట్లాడుతూ, చిన్నారుల్లో పుట్టుకతో వచ్చే లేదా బాల్యంలో గుర్తించే వైకల్యాలను ప్రారంభ దశలోనే గుర్తించి సరైన చికిత్స అందిస్తే వారి జీవితంలో గణనీయమైన మార్పు తీసుకురావచ్చని అన్నారు. సంతానం కోసం తల్లిదండ్రులు చేసే త్యాగాలు అపారమని, అలాంటి సమయంలో పిల్లలకు ఏదైనా వైకల్యం ఉందని తెలిసినప్పుడు కుటుంబం ఎదుర్కొనే మానసిక వేదనను ప్రభుత్వం అర్థం చేసుకుంటుందని పేర్కొన్నారు. అందుకే ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రపంచ స్థాయి వైద్య సేవలు, ఆధునిక పరికరాలు, నిపుణులైన వైద్యులను ప్రభుత్వం అందుబాటులో ఉంచిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ఉన్న అపోహలను ప్రజలు విడిచిపెట్టాలని, ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి అధిక ఖర్చులు భరించక ముందే జిల్లా ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్‌ను సంప్రదించాలని సూచించారు. ఇక్కడ ఉచితంగా నాణ్యమైన వైద్యం, అవసరమైన స్క్రీనింగ్ పరీక్షలు, పునరావాస సేవలు అందుతున్నాయని తెలిపారు. ఈ కేంద్రంలో జరుగుతున్న మంచి సేవలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని, ప్రజల్లో అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. డాక్టర్లు సూచించిన ఫాలో– అప్ తేదీలను తల్లిదండ్రులు తప్పకుండా పాటించాలని, ప్రారంభ దశలో నిరంతర చికిత్స అందిస్తే మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయని చెప్పారు. దివ్యాంగుల ధృవీకరణ పత్రాలు, పెన్షన్లు, ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి సులభంగా అందేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. సమాజంలో దివ్యాంగ చిన్నారులకు అండగా నిలుస్తూ సేవలందిస్తున్న ఒమేగా రిహాబ్ ఫెడరేషన్‌ను, ఆసుపత్రికి సేవలందిస్తున్న మురళీకృష్ణని, జిల్లా ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ బృందాన్ని, డాక్టర్ సునీత ని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. కష్టాల్లో ఉన్న కుటుంబాలకు ఆశను, ఆత్మవిశ్వాసాన్ని అందించే వైద్యులు, సేవా సంస్థల సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ సందర్భంగా పలువురు బాల భవిత కేంద్రం లో వారికి అందుతున్న సేవల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ టి. వెంకటేశ్వర్లు, బాల భవిత కేంద్రం నోడల్ ఆఫీసర్ డాక్టర్ భగీరథి, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీవాణి, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ నామినేని కిరణ్, వైద్య విభాగ అధిపతులు డాక్టర్ మస్తాన్ బాషా, డాక్టర్ ఏడుకొండల రావు, డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ తిరుపతి రెడ్డి, దివ్యాంగుల శాఖ అడిషనల్ డైరెక్టర్ సువార్తమ్మ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, తల్లిదండ్రులు, చిన్నారులు పాల్గొన్నారు.



# అర్జీల పరిష్కారంలో అలసత్వాన్ని వీడండి

కలెక్టర్ ఎం. విజయ సునీత



**మార్కాపురం పెన్ పవర్ జులై 6**

పీ జీ ఆర్ ఎస్ కు వచ్చే అర్జీల పరిష్కారంలో అధికారులు అలసత్వాన్ని వీడాలని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత అన్నారు. స్థానిక కలెక్టరేట్లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అధికారులతో కలసి ఆమె ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కార విషయంలో ఆలస్యం చేస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదన్నారు. అన్ని శాఖలకు సంబంధించిన వారు ఎండార్స్మెంట్లు ఇస్తున్నారు తప్ప పరిష్కార విషయంలో అశ్రద్ధ చేస్తున్నారని తెలిపారు. ఒకే సమస్యపై పదేపదే అర్జీలు రావడం జరుగుతుందని దీన్ని మరోసారి పునరాగం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారుల మీదే ఉందని వివరించారు. ప్రజల సంతృప్తి మేరకు ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఆదేశించారు. ఈ పీ జీ ఆర్ ఎస్ కార్యక్రమంలో మొత్తం 254 అర్జీలు రాగా వీటిలో రెవెన్యూ కు సంబంధించిన 135, ఇతర సమస్యలపై 119 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమం లో జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, ఆర్డీవో వెంకట శివరామిరెడ్డి, హౌసింగ్ పీడీ మోహన్ రావు, జిల్లా రవాణా శాఖ అధికారి రాంబాబు, జిల్లా ఇన్చార్జి వ్యవసాయ అధికారి బాలాజీ నాయక్, ఐసిడిఎస్ ఇంచార్జ్ పీ డీ పద్మావతి, డి ఎల్ డి ఓ బాలు నాయక్, ఉద్యాన శాఖ అధికారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ తల్లి ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న మంత్రి గొట్టిపాటిలి





**పెన్ పవర్, సంతమాగులూరు, జూలై 6**

సంతమాగులూరు మండలం మిన్నెకల్లు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ నాగారపు ఎల్లమ్మ తల్లి దేవస్థాన ప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సోమవారం ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్న మంత్రి, ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులతో ముచ్చటించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, సంతమాగులూరు మండల టిడిపి అధ్యక్షులు చేవూరి వాసిరెడ్డి సంతమాలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తేలప్రోలు రమేష్ ముప్పాళ్ళ వెంకటేశ్వర్లు ముప్పాళ్ళ శ్రీను బాబు వసంత వేణుబాబు, పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

# 500 మందికి ఉచిత విద్యను అందించడం లక్ష్యం

– ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్






**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు జూలై 06**

టాలెంట్ టెస్ట్ లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా పదవ తరగతి వరకు డిజేఆర్ ట్రస్ట్ ద్వారా తామే చదివిస్తాం అని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు స్పష్టం చేశారు. డీ జే ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ ద్వారా రెండవ సంవత్సరం 100 మంది విద్యార్థులకు స్కాలర్షిప్ సర్టిఫికెట్స్ పంపిణీ కార్యక్రమం స్థానిక ఎమ్మెస్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన రావు సతీమణి డిజేఆర్ ట్రస్ట్ నిర్వాహకురాలు నాగ సత్యలత అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ మీ పిల్లల్ని క్రమశిక్షణతో పెంచండి, వారంతా మంచి స్థాయికి చేరిన తర్వాత మిమ్మల్ని బాగా చూసుకుంటారని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. పేదరికం చదువుకు అడ్డు రాకూడదని తాము ఎంతో ఖర్చు చేస్తున్నామని, ప్రతిభ కలిగిన పేద విద్యార్థులను చదివించాలన్న తన కుమార్తెలు అనిషా లక్ష్మి, తనూజా లక్ష్మి లు చెప్పడంతో డీజేఆర్ ట్రస్ట్ ఏర్పాటుచేసి పేదలను చదివిస్తున్నట్లు తెలిపారు. గత ఏడాది 100 మంది విద్యార్థులకు ఫీజులు, పుస్తకాలు, యూనిఫామ్, షూస్ కు 40 లక్షల రూపాయలు ఖర్చు అయిందని, ఈ ఏడాది రెండవ బ్యాచ్ కు 40 లక్షలు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. ఈ 5 సంవత్సరాల్లో 500 మందిని చదివించాలని డీజేఆర్ ట్రస్ట్ నిర్ణయించినట్లు తెలిపారు. ట్రస్టీ దామచర్ల నాగసత్యలత మాట్లాడుతూ ఎంతో పారదర్శకంగా టాలెంట్ టెస్ట్ నిర్వహించి విద్యార్థులను ఎంపిక చేసినట్లు తెలిపారు. 70 పైన మార్కులు వచ్చిన వారిని ఎంపిక చేసినట్లు ఆమె చెప్పారు. డీజేఆర్ ట్రస్ట్ డైరెక్టర్ దామచర్ల అనిషా లక్ష్మీ మాట్లాడుతూ ట్రస్టు ద్వారా ఎంపికైన విద్యార్థులు చక్కగా చదువుకుంటూ మీ లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. డైరెక్టర్ దామచర్ల తనూజా లక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు పూర్తి చేసి మంచి పొజిషన్లో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యే జనార్దన్ రావు, ట్రస్టీ నాగ సత్యలత, డైరెక్టర్లు అనిషా లక్ష్మీ, తనూజా లక్ష్మి లు విద్యార్థినీ విద్యార్థులకు స్కాలర్ షిప్ సర్టిఫికెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ హర్షిణి విద్యాసంస్థల చైర్మన్ గోరంట్ల రవికుమార్, టిడిపి నగర అధ్యక్షుడు బండార్ మదన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిస్కారం మే ప్రభుత్వాలక్ష్యం

ప్రజా దర్బార్ ఎమ్మెల్యే ముత్తుముల

**గిద్దలూరు పెన్‌పవర్ జులై 6**

గిద్దలూరు పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి" ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు, కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ, పట్టణ ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో ఎమ్మెల్యే కు తెలిపారు అందులో కొన్ని సమస్యలను అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించగా, మిగిలిన సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దూర ప్రాంతాల వారిని ఉద్దేశించి వారి వద్దకే అధికారులు వచ్చి సమస్యలు తెలుసుకొని పరిష్కరించేలా కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి పేద ప్రజలకు అన్ని విధాలుగా సహకారం అందించేందుకు కట్టుబడి ఉన్నారని "ప్రజల వద్దకే పాలన" అనే ఉద్దేశంతో నియోజకవర్గ స్థాయి లో ప్రజా దర్బార్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అభివృద్ధి , ప్రజా సంక్షేమంలో కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, పట్టణ నాయకులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొనీ అర్జీలు అందించారు.



# ప్రత్యేక సమగ్ర సవరణను పరిశీలించిన తహశీల్దార్





**మార్కాపురం రూరల్ పెన్ పవర్ జూలై 6**

మండల పరిధిలో ఉన్నటువంటి దరిమడుగు, పెద్ద నాగులవరం, కొండేపల్లి, రామచంద్రపురం సచివాలయాలలో జరుగుచున్న ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ ఐ ఆర్ కార్యక్రమమును తహశీల్దార్ కె.చిరంజీవి పరిశీలించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ మరణించిన ఓటర్లు, శాశ్వత వలస ఓటర్లు, డబల్ ఓటర్లు వివరములును నమోదు చేయాలని, అలాగే డిజిటలైజేషన్ త్వరీతగతిన పూర్తి చేయాలని బి.యల్.ఓ లను, సూపర్వైజర్లను ఆదేశించినట్లు తెలియజేసారు. ఇప్పటికే 70 శాతం మంది ఓటర్లు వినియోగించున్నారని. యువతీ, యువకులు, మధ్య వయస్కులు, ముసలి వారు ప్రతి ఒక్క ఓటర్లు నుండి గ్రామీణ ప్రాంతాలలో సదరు ఎస్ ఐ ఆర్ కార్యక్రమము పట్ల మంచి స్పందన వస్తున్నట్లు తెలియజేసారు.

# చిత్తశుద్దితో విధులు నిర్వర్తించాలి

### – జిల్లా కలెక్టర్ రాజాబాబు




**కలెక్టరేట్ పెన్ పవర్, ఒంగోలు జూలై 06**

ప్రభుత్వ సర్వీసులో ఉన్నవారు చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు చెప్పారు. కారుణ్య కోటాలో ఉద్యోగాలు పొందిన ఏడుగురికి సోమవారం గ్రీవెన్స్ హాలులో ఆయన నియామకపత్రాలను అందించారు. కొత్తగా ప్రభుత్వ ఉద్యోగంలో చేరినందున విధులు, సాంకేతిక పరిజ్ఞాన వినియోగం పట్ల అవగాహన పెంచుకుని మరింత ఉన్నత స్థానానికి ఎదగాలని ఆయన అభిలాషించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి, డిఆర్ఓ పి.వెంకటరమణ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# డిజిటల్ పేమెంట్స్ పోస్టాఫీస్ లో బుకింగ్




**గిద్దలూరు పెన్ పవర్ జూలై 6**

పోస్టు చేయాలన్నా, పార్సెల్ చేయాలన్నా ఫోన్ పే ఉంటేనే, నగదు తీసుకోమంటున్న పోస్టల్ అధికారులు, ప్రజలను ఇబ్బందులకు గురవుతున్న నిరక్షరాస్యులు గిద్దలూరు పట్టణం గ్రేడ్ – 1 పోస్టాఫీసులో పోస్టు చేయాలన్నా, పార్సెల్ చేయాలన్నా ఫోన్ పే చేస్తేనే చేసుకుంటాము, లేకుంటే లేదు అని సంబంధిత ఉద్యోగులు వినియోగదారుల ను వెనక్కి పంపిస్తున్నారు. దీనితో నిరక్షరాస్యులు, ఫోన్ పే లేనివారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పోస్టు చేయాలన్నా, పార్సెల్ చేయాలన్నా ఫోన్ పే తో పాటు, నగదును కూడా అనుమతించి ప్రజలకు పోస్టల్ సేవలు సులభంగా అందించేందుకు తోడ్పాడాలని ప్రజలు కోరుతున్నారు.

# కిలో 200 తగ్గకుండా పొగాకు కొనాల్సిందే

### -కంపెనీ ప్రతినిధులతో మాట్లాడిన ఎమ్మెల్యే ఇంటూరి -సిఎం చెప్పినా రేట్లు పెంచకపోతే ఎలా ?

### -రైతులకు అన్యాయం జరగకుండా చూడండి -27వ నెంబర్ వేలం కేంద్రంలో కొనుగోళ్లు పరిశీలించిన ఎమ్మెల్యే







**కందుకూరు పెన్ పవర్, జూలై 6**

కందుకూరులోని పామూరురోడ్డులో గల 27వ నెంబరు పొగాకు వేలం కేంద్రాన్ని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం సందర్శించి, కొనుగోళ్లు పరిశీలించారు. వలేటివారిపాలెం నుంచి 500కు పైగా బేళ్లు రాగా, దాదాపు గంటన్నరసేపు వేలాన్ని గమనించారు. 160 నుంచి 200 రూపాయల లోపే ఎక్కువగా కొనుగోళ్లు జరుపుతున్నట్లు ఎమ్మెల్యే గుర్తించారు. అనంతరం రీజనల్ మేనేజర్ ప్రసాదురావు, వేలంకేంద్రం సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, వ్యాపార ప్రతినిధులు, రైతు నాయకులతో ఎమ్మెల్యే నాగేశ్వరరావు సమావేశమయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వారం క్రితం స్వయంగా ముఖ్యమంత్రి పొగాకు కంపెనీ ప్రతినిధులతో సమావేశమైనప్పుడు, కిలో పొగాకు 200 లోపు తగ్గకుండా కొనాలని, నో బిడ్స్ ఉండకూడదని ఆదేశించారు. కానీ ఇక్కడ చూస్తే ధరలు దారుణంగా తగ్గించి కొనుగోలు చేస్తున్నారు. రైతులు ఎఫ్1 నుంచి ఎఫ్ 3 రకం వరకు నాణ్యమైన పొగాకు తీసుకువస్తున్నా 160 నుంచి 180 మధ్యనే కొంటున్నారు. ఎప్పుడూ సగం పొగాకు కొనే ఐటీసీ, జిపిఐ కంపెనీలు కూడా 200 రూపాయలకు మించి కొనడం లేదు. వారిని చూసి మిగతా కంపెనీలు మరీ తక్కువకు కొనుగోళ్లు చేస్తున్నారు. ఇలాగైతే చాలా కష్టం. రైతుల్లో ఓపిక తగ్గిపోతోంది. కనీసం ముఖ్యమంత్రి ఆదేశించినట్లుగా కొనుగోళ్లు చేయాల్సిందే అని అన్నారు. రైతుల ఆవేదనను వ్యాపారులు అర్థం చేసుకోవాలి. బోర్డు నిర్దేశించిన 140 మిలియన్ కిలోల పొగాకుకు, ముందుగా అనుకున్న ప్రకారం గిట్టుబాటు ధర ఇవ్వాల్సిందే. సరైన రేట్లు లేని కారణంగా 1999లో పొగాకు పంటకు క్రాప్ హాలిడే ప్రకటించారు. మరోసారి అలాంటి పరిస్థితి రానివ్వద్దు అని అన్నారు. పొగాకు రైతులను ఆదుకోవాలని కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. త్వరలో మరోసారి ప్రతినిధులతో సమావేశం ఉంది. రైతులకు గిట్టుబాటు ధర లభించేలా వ్యాపారులపై ఒత్తిడి పెడుతున్నాం అని ఎమ్మెల్యే నాగేశ్వరరావు మీడియాతో చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జేడి శ్రీనివాసరావు, ఏడి రహీం, పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వలేటివారిపాలెం మండల అధ్యక్షుడు మాదాల లక్ష్మీనరసింహం, రైతు సంఘం నాయకుడు తాటికొండ రమణయ్య, నియోజవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు అల్లం వెంకటేశ్వర్లు, వలేటివారిపాలెం మండల తెలుగు రైతు అధ్యక్షుడు కృష్ణారెడ్డి, రైతు నాయకులు వలేటి నరసింహం, మన్నం కృష్ణ, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, రాష్ట్ర ముస్లిం మైనారిటీ కమిటీ అధికార ప్రతినిధి షేక్ రఫీ, క్లస్టర్ ఇంచార్జ్ వడ్డేళ్ల రవిచంద్ర, అత్తంటి శ్రీహరినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కనీస వేతనాల"సాధనకై జూలై 30, 31 కలెక్టరేట్ వద్ద ధర్నాను జయప్రదం చేయాలి

### సిఐటియు జిల్లా అధ్యక్షులు టి ఆవులయ్య




**గిద్దలూరు పెన్ పవర్ జులై 6**

రాష్ట్రంలోని షెడ్యూల్ పరిశ్రమలు, సంస్థలు, షాపింగ్ మాల్స్, ప్రభుత్వ పథకాలలో పనిచేస్తున్న స్కీమ్ వర్కర్స్ కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు టి ఆవులయ్య, సిఐటియు జిల్లా కార్యదర్శి డి రుతమ్మ ,మండల కన్వీనర్ బి నర్సింహులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక యుటిఎఫ్ కార్యాలయం నందు సిఐటియు మండల విస్తృత సమావేశం డి రుతమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 2014 నుండి సుమారు 14 సంవత్సరాలు నుండి రాష్ట్రంలో కనీస వేతనాల పెంపు లేదని, దీని వలన సుమారు 50 లక్షల మంది కార్మికులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని చట్ట ప్రకారం ప్రతి ఆరు నెలలకు ఒకసారి వేతనాలు సవరణ జరగవలసిన ఉన్నప్పటికీ ప్రభుత్వం గత 14 సంవత్సరాలుగా వేతనాలు పెంచే నిర్ణయం చెయ్యకపోవడం అత్యంత దారుణమని అన్నారు. ఇటీవల పెట్రోల్, గ్యాస్, డీజిల్ ఇతర నిత్యావసర సరుకులు ధరలు విపరీతంగా పెరిగాయని ఆ పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పథకాలలో పనిచేస్తున్న అంగన్వాడి, ఆశ, మెప్మా ఆర్ పి, మధ్యాహ్న భోజనర్వాహకులు, స్కూల్ శానిటేషన్ వర్కర్స్, వివో ఏ వీఆర్ఏ మున్సిపల్ స్వచ్ఛభారత్, గ్రామపంచాయతీ వర్కర్స్, అన్ని ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ సిబ్బంది, వేతనాలు పెరుగుదల లేదని దీనివలన ఆయా రంగాల కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే ప్రభుత్వ పథకాలలో పనిచేస్తున్న స్కీం వర్కర్స్ కు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ వేతనాలు పెంపుదలకోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు జూలై నెల అంతా సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించి జూలై 30,31 న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ నాయకులు ఏ మునెమ్మ ,మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘం నాయకులు ఏ కుమారి, లక్ష్మీదేవి, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం సరోజ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పి పాపయ్య, ఎం బాబు స్కూల్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం మేరీ, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు డి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# గిద్దలూరు నియోజకవర్గంలోని గ్యాస్ ఏజెన్సీలతో సమీక్ష

**గిద్దలూరు పెన్ పవర్ జులై 6**

గిద్దలూరు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలకు చెందిన గృహ వినియోగ ఎల్పీజీ గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులతో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ప్రజలకు గ్యాస్ సిలిండర్లను సకాలంలో సరఫరా చేయడం, బుకింగ్ చేసిన సిలిండర్లను నిర్ణీత సమయంలో పంపిణీ చేయడం, వినియోగదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టడం, అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్‌ను పూర్తిగా అరికట్టడం, భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. అదేవిధంగా, గ్యాస్ సిలిండర్ డెలివరీ అనంతరం వినియోగదారులకు వచ్చే కాల్స్‌కు తప్పనిసరిగా స్పందించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులకు సూచించారు. వినియోగదారుల నుంచి వచ్చే ఫీడ్‌బ్యాక్ సేవల నాణ్యతను మెరుగుపరచడానికి ఉపయోగపడుతుందని, డెలివరీ సక్రమంగా జరిగిందో లేదో నిర్ధారించడంలో ఐ విఆర్ ఎస్ కాల్స్ కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. డెలివరీ సిబ్బంది కూడా వినియోగదారులకు ఐ వి ఆర్ ఎస్ కాల్స్ గురించి తెలియజేసి స్పందించేలా ప్రోత్సహించాలని సూచించారు. అధికారులు మాట్లాడుతూ, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా గ్యాస్ ఏజెన్సీలు సమన్వయంతో పనిచేయాలని, వినియోగదారుల ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని, ప్రభుత్వ




నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ పారదర్శకంగా సేవలు అందించాలని ఆదేశించారు. గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులు ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తూ, గ్యాస్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవడంతో పాటు ఐ వి ఆర్ ఎస్ కాల్స్‌పై వినియోగదారుల్లో అవగాహన కల్పించి స్పందన శాతాన్ని పెంచేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరాఫరాల అధికారి, అంకయ్య, తహశీల్దార్, యం ఆంజనేయ రెడ్డి, ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహశీల్దార్ సూర రామనారాయణ రెడ్డి, ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహశీల్దారు , సాలమ్మ గిద్దలూరు నియోజకవర్గంలోని అన్ని మండలాల గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పొదిలిలో ఘనంగా జగజీవన్ రామ్ వర్ధంతి వేడుకలు



**పొదిలి, పెన్ పవర్, జులై 6**

పొదిలిలో మాజీ ఉప ప్రధాని దివంగత డాక్టర్ బాబు జగజీవన్ రామ్ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. పొదిలి మండల ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో వేడుకలను ఎంతో అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం నాడు పట్టణంలోని ఏ బి ఎం పాఠశాల వద్ద గల డాక్టర్ బాబు జగజీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారతదేశానికి ఉప ప్రధానిగా జగజీవన్ రామ్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. అలాగే అణగారిన వర్గాల అభివృద్ధి కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహా యోధుడు జగజీవన్ రామ్ గా వారు అభివర్ణించారు. అటువంటి మహనీయుని ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు గట్టి కృషి చేయాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ నాయకులు వేల్పుల సురేష్, భూదాల బెంజిమెన్, చైతన్య, శ్యామ్, చిరంజీవి, ఎలీషా, అజయ్ అరోన్, నాసర్ బాబు, జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

# బాబూ జగ్జీవన్ రామ్ సేవలు స్ఫూర్తిదాయకం

### - సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మానాయక్



**క్రైం రిపోర్టర్ ఒంగోలు, జూలై 06**

దేశ నిర్మాణం, సామాజిక సమానత్వం, దళితుల అభ్యున్నతి కోసం భారత ఉప ప్రధానమంత్రి దివంగత డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ చేసిన సేవలు అందరికీ స్ఫూర్తిదాయకం అని సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎం. లక్ష్మానాయక్ పేర్కొన్నారు. సోమవారం ప్రకాశం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్ రామ్ 40వ వర్ధంతి కార్యక్రమం స్థానిక నెల్లూరు బస్టాండ్ లోని ఆయన విగ్రహం వద్ద ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి డి.డి. లక్ష్మానాయక్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా లక్ష్మానాయక్ మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ రామ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమసమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. భారతదేశ నిర్మాణంలో అగ్రగామిగా, దళితోద్దారకులుగా, అణగారిన వర్గాల ఆశాజ్యోతి గా బాబు జగజీవన్ రామ్ నిలిచారని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు జగ్జీవన్ రామ్ చేసిన సేవలను కొనియాడారు.కార్యక్రమంలో ముందుగా పలువురు అధికారులు, ప్రజా సంఘాల నాయకులు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారులు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పొదిలిలో ఘనంగా శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు



**పొదిలి, పెన్ పవర్, జులై 6**

భారతీయ జన సంఘ వ్యవస్థాపకులు, మాజీ కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి వేడుకలు పొదిలిలో ఘనంగా జరిగాయి. సోమవారం నాడు స్థానిక విశ్వనాధపురం లోని బిజెపి కార్యాలయంలో వేడుకలను ఎంతో అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర బిజెపి మహిళా మోర్చా కార్యదర్శి బెల్లంకొండ విజయలక్ష్మి మాట్లాడుతూ శ్యాం ప్రసాద్ ముఖర్జీ భారతదేశానికి చేసిన సేవలను వివరించారు. అటువంటి మహనీయుని ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ గట్టి కృషి చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దోర్నాల రమణారెడ్డి, నూతక్కి నాగేశ్వరరావు, సయ్యద్ ఖాదర్ భాష, పువ్వాడ రామయ్య, ఆకుపాటి లక్ష్మణ, సిహెచ్ శ్రీనివాసులు, పందిటి మురళి, పి రవి కిషోర్, బాలయ్య, జి చంద్రశేఖర్, చిన్నయ్య, సిహెచ్ దత్తాత్రేయ, బాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆత్మగౌరవం బాబు జగ్జీవన్ రామ్..





**పుల్లల చెరువు పెన్ పవర్ జూలై 6**

అణగారిన వర్గాల అభ్యున్నతి, సామాజిక సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు. పుల్లల చెరువు మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఆరేవుల ఇస్సాకు ఆధ్వర్యంలో సోమవారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 40వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బడిపాటి ఓబులు మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భారత రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే నాయకుడని కొనియాడారు. కేంద్రంలో రక్షణ, కార్మిక, రైల్వే శాఖల మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తూ దేశాభివృద్ధికి విశేష కృషి చేశారని తెలిపారు. పరిపాలనలో తనదైన ముద్ర వేసిన ఆయన బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం శ్రమించారని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గంలో నడవడం ద్వారానే సమానత్వ సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని అన్నారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఆరేవుల ఇస్సాకు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ సమ సమాజ స్థాపనే లక్ష్యంగా జీవితాంతం పనిచేశారని తెలిపారు. దళితుల నిజమైన ఆస్తి విద్యేనని ఆయన నమ్మేవారని, విద్య ద్వారానే సామాజిక, ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారని గుర్తు చేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ చూపుతున్న ఆత్మగౌరవ ఉద్యమం కూడా అదే స్ఫూర్తితో కొనసాగుతోందని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధన కోసం తాము నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు. భారతదేశంలో ఆహార భద్రతకు పునాది వేసిన నాయకుల్లో బాబు జగ్జీవన్ రామ్ ఒకరని ఆయన పేర్కొన్నారు. దేశంలో ఆహార కొరత, ఆకలి చావులను నివారించేందుకు ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సీఐ) ఏర్పాటుకు ఆయన చేసిన కృషి చారిత్రాత్మకమని తెలిపారు. రైతుల సంక్షేమం, ఆహార నిల్వలు, ప్రజలకు ఆహార భద్రత కల్పించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని వివరించారు. అలాగే రక్షణ, కార్మిక, రైల్వే శాఖల మంత్రిగా సమర్థవంతంగా సేవలందించి దేశ ప్రగతికి విశేషంగా దోహదపడ్డారని కొనియాడారు. దాదాపు ఐదు దశాబ్దాల పాటు పార్లమెంట్ సభ్యుడిగా కొనసాగి ప్రజల విశ్వాసాన్ని చూరగొన్న అరుదైన నాయకుడిగా చరిత్రలో నిలిచారని చెప్పారు. బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన విశిష్ట సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం ఆయనకు భారతరత్న పురస్కారాన్ని ప్రకటించాలని ఈ సందర్భంగా నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బడిపాటి ఆంజనేయులు, లింగమగుంట్ల మరియదాస్, చిరదల పోతయ్య, చిరదల రవి, బడిపాటి టైటాన్, గర్నెపూడి వెంకటేష్, బడిపాటి వెంకటయ్య(చిన్నోడు), బడిపాటి గురవయ్య, బడిపాటి మరియదాస్, కందుకూరి దేవదానం, ఆరేవుల సాత్విక్ ప్రిన్స్, బడిపాటి చిన్న వెంకట రాములు, చిరదల చిన్నోడు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు 60,000 రూపాయల ఆర్థిక సహాయం వైఎస్సార్ సీపీ గిద్దలూరు ఇంచార్జ్ కేపీ నాగార్జున రెడ్డి



**గిద్దలూరు, పెన్ పవర్ జులై 6**

కందులాపురం సెంటర్ వద్ద ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గిద్దలూరు పట్టణం నళ్ళబండ బజారుకు చెందిన ఒకే కుటుంబంలోని నలుగురు మరణించిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో మరో ముగ్గురు తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషాదకర సంఘటన తెలుసుకున్న గిద్దలూరు నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జ్ కేపీ నాగార్జున రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారి వైద్య ఖర్చుల నిమిత్తం వెంటనే 60,000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా కేపీ నాగార్జున రెడ్డి మాట్లాడుతూ.. "ఒకే కుటుంబంలో నలుగురిని కోల్పోవడం తీవ్ర విషాదం. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నానుఅన్నారు. ప్రభుత్వం ద్వారా అందాల్సిన న్యాయం, సహాయం అందించేందుకు కూడా కృషి చేస్తాను" అని తెలిపారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటానని, అవసరమైన ప్రతి సహాయం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

## సింగరకొండలో ఆళ్వార్ల పునఃప్రతిష్టకు వైభవంగా అంకురార్పణ.

**శాస్త్రోక్తంగా కళాపకర్ష పూజలు నిర్వహించిన అర్చకులు..**





**అద్దంకి, ఆర్.సి(పెన్ పవర్) జూలై 06:**

ప్రకాశం జిల్లా, అద్దంకి మండలం, ప్రముఖ పుణ్యక్షేత్రమైన సింగరకొండపై వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో సోమవారం ఆళ్వార్ల పునఃప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ పవిత్ర పునఃప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా అంకురార్పణ, కళాపకర్ష పూజా వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామివారి సన్నిధిలో జరిగిన ఈ ప్రత్యేక పూజలను తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కార్యనిర్వహణాధికారి (ఈవో) మద్దినేని. శ్రీనివాసరావు, ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ గుంజి. శ్రీనివాసరావు, మేదరమెట్ల ఈ.వో (పర్యవేక్షణాధికారి) గుంటుపల్లి. వాసుబాబు ప్రత్యేకంగా పాల్గొని పూజా కార్యక్రమాలను పర్యవేక్షించారు. వారితో పాటుగా ఈ ఉత్సవాలకు ముఖ్య దాతగా వ్యవహరించిన రావిపాటి. బాలసుబ్రమణ్యం, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, అర్చక బృందం పాల్గొని స్వామివారిని, ఆళ్వార్లను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆళ్వార్ల పునఃప్రతిష్టా మహోత్సవ పూజలతో సింగరకొండ క్షేత్రం ఆధ్యాత్మిక శోభతో విరాసిల్లింది.

## కాకు వారి కొలుపులు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి

**గుడ్లూరు, పెన్ పవర్, జులై 06**

మండల కేంద్రమైన గుడ్లూరులో కాపు వారి నాగర్పమ్మ కొలుపులు సోమవారం ప్రారంభం అయ్యాయి. కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరావు ఈ కార్యక్రమానికి హాజరై, నాగర్పమ్మకు పూజలు చేశారు. కార్యక్రమానికి విచ్చేసిన అందరిని ఎమ్మెల్యే ఇంటూరి ఆప్యాయంగా పలకరిస్తూ, వేడుకలను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. తొలుత కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును కాకు కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు, నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం దేవర గుడి వద్దకు వెళ్లి, దేవతను నమస్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరు మండల టిడిపి అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, స్వర్ణాజీపురం గ్రామ టిడిపి అధ్యక్షుడు కాకు దత్తాత్రేయ, పార్టీ సీనియర్ నాయకులు కాకు నాగేశ్వరరావు, చిత్తారు మల్లికార్జున, మేకల మాల్యాద్రి, చెన్నారెడ్డి మహేష్, మద్దసాని కృష్ణ, కాకు మనోజ్ రాజా, మాధవ, మల్లికార్జున, వెంకటేశ్వర్లు, గొడ్డేటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# మక్కెనవారిపాలెంలో టీడీపీకి షాక్.. వైఎస్సార్‌సీపీలో చేరిన కీలక నేతలు

## వైఎస్సార్‌సీపీలో చేరిన తేళ్ల హరిబాబు, మక్కెన హనుమంతరావు

**పెన్ పవర్, సంతమాగులూరు, జూలై 6**

సంతమాగులూరు మండలం మక్కెనవారిపాలెం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు తేళ్ల శ్రీహరిబాబు, మక్కెన హనుమంతరావు అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ సందర్భంగా డాక్టర్ అశోక్ కుమార్ వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన నాయకులు పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు.

**శ్రీహరిబాబు చేరిక రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశం**

మక్కెనవారిపాలెం గ్రామ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన దివంగత తేళ్ల అంజయ్య కుమారుడైన తేళ్ల శ్రీహరిబాబు పార్టీ మార్పు స్థానిక రాజకీయాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది. వివిధ రాజకీయ పరిణామాల మధ్య కూడా ఎన్నో సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీలో కొనసాగిన ఆయన వైఎస్సార్‌సీపీలో చేరడం ప్రాధాన్యత సంతరించుకుంది.

**తేళ్ల అంజయ్య సేవలను గుర్తుచేసుకున్న గ్రామస్తులు**

గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పోస్టాఫీస్, పశువైద్యశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వంటి పలు సౌకర్యాల ఏర్పాటులో తేళ్ల అంజయ్య విశేష కృషి చేశారని గ్రామ పెద్దలు గుర్తుచేస్తున్నారు. వివిధ సామాజిక వర్గాల అవసరాల కోసం ఆయన చేసిన కృషి ఇప్పటికీ గ్రామ ప్రజల మదిలో నిలిచి ఉందని పేర్కొంటున్నారు.

**టీడీపీ నుంచి వైదొలగడానికి అసంతృప్తే కారణమా?**

రాజకీయ పరిశీలకుల అభిప్రాయం ప్రకారం పార్టీకి దీర్ఘకాలంగా సేవలందించిన సీనియర్ కార్యకర్తలకు తగిన గుర్తింపు లభించడం లేదనే



భావన కొందరిలో పెరిగిందని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో తేళ్ల శ్రీహరిబాబు, మక్కెన హనుమంతరావు పార్టీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరడం స్థానిక రాజకీయ సమీకరణాలపై ప్రభావం చూపే అవకాశముందని విశ్లేషిస్తున్నారు.

**మక్కెనవారిపాలెంలో వైఎస్సార్‌సీపీకి కొత్త ఊపు**

గతంలో మండల మాజీ ఉపాధ్యక్షుడు గొట్టిపాటి చౌదరిబాబు వైఎస్సార్‌సీపీకి గ్రామంలో బలమైన మద్దతు అందించగా, అనంతరం ఆయన రాజకీయంగా దూరం కావడంతో పార్టీ ప్రభావం తగ్గిందనే అభిప్రాయం వ్యక్తమైంది. అయితే ఇప్పుడు తేళ్ల శ్రీహరిబాబు, మక్కెన హనుమంతరావు పార్టీలో చేరడంతో మక్కెనవారిపాలెంలో వైఎస్సార్‌సీపీకి పునర్జీవం లభించిందని, రానున్న రోజుల్లో గ్రామ రాజకీయాల్లో గట్టి పోటీ నెలకొనే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

## డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జన్మదినం నిర్వహించిన బీజేపీ నాయకులు



**గిద్దలూరు పెన్ పవర్ జులై6**

గిద్దలూరు పట్టణము లో జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ 125వ జన్మదినము సందర్భంగా జిల్లా జనరల్ సెక్రటరీ జె వి నారాయణ ముఖ్య అతిథిగా డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళి అర్పించారు ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా ఉపాధ్యక్షులు భవనాషి వెంకట రామాంజనేయులు, బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్, శ్రీ పాతాళ నాగేశ్వర స్వామి ఆలయం కమిటీ సభ్యులు రాచర్ల కాసులు బీజేపీ సీనియర్ నాయకులు,మాజీ ఓ బి సి మోర్చా ఉపాధ్యక్షులు కె ప్రవీణ్ గౌడ్,జిల్లా కార్యదర్శి నున్న వీర చక్రము, సుబ్రమణ్యం, పాండు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా జనరల్ సెక్రటరీ డాక్టర్ జె వి నారాయణ మాట్లాడుతూ 125 సం రాలు క్రితం జన్మించిన విద్యా వేత్త అని,33 సం రాలు కు కలకత్తా విశ్వవిద్యాలయము కు వైఎస్ ఛాన్సలర్ అయ్యారని ,ఆయన మాతృ భాష కు ప్రాధాన్యం ఇచ్చారు,వందే మాతరం తో విద్యా సంస్థ ల లో చైతన్యం కలిగించి ,దేశ భవిష్యత్తు విద్య తో సాధ్యం అని,అఖండ భారతావని కోసం ప్రాణాలు కోల్పోయిన మహనీయులు అని నేటి యువత ఆయన ఆశయాలు కొనసాగించాలని తెలియ చేశారు.

# బదిలీపై వెళ్తున్న మొర్రిపిచ్చయ్యను సన్మానించిన అల్లినగరం హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు



**కొమరోలు పెన్ పవర్ జూలై 6**

కొమరోలు మండలం అల్లినగరంలోని మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ హై స్కూల్లో హిందీ స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తూ బదిలీపై గిద్దలూరు జిల్లా పరిషత్ బాయ్స్ హై స్కూల్ ప్లస్ కు తెలుగు పి జి టి గా వెళుతున్న మొర్రి పిచ్చయ్యను ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మామిడి పద్మజ, ఉపాధ్యాయులు సోమవారం ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. మొర్రి పిచ్చయ్య గత ఏడాదిగా అల్లినగరం లోని మునుగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ హై స్కూల్ కు హిందీ స్కూల్ అసిస్టెంట్ గా బదిలీపై వెళ్లారు. హిందీ సబ్జెక్టులో విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందిస్తూ విద్యార్థులను తీర్చిదిద్దారు. గత మార్చిలో జరిగిన 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో హిందీ సబ్జెక్టులో నూరు శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులై పాఠశాలకు, హిందీ సబ్జెక్టు బోధించిన మొర్రిపిచ్చయ్యకు మంచి పేరు ప్రఖ్యాతలు సాధించి పెట్టారు. కాగా ఇటీవల నిర్వహించిన ఉపాధ్యాయుల కౌన్సిలింగ్ లో మొర్రి పిచ్చయ్యను గిద్దలూరు లోని జిల్లా పరిషత్బాలుర హైస్కూల్ ప్లస్ కు తెలుగు పిజిటిగా బదిలీ చేస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి ఉత్తర్వులు జారీ చేశారు. ఆ సందర్భాన్ని పురస్కరించుకొని సోమవారం అల్లినగరం హైస్కూల్లో నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో మొర్రి పిచ్చయ్యను ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మామిడి పద్మజ, ఉపాధ్యాయులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. మొర్రి పిచ్చయ్య పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల అభ్యున్నతికి చేసిన కృషిని కొనియాడుతూ అభినందించారు. బదిలీపై వెళుతున్న తనను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మామిడి పద్మజకు, తోటి ఉపాధ్యాయ బృందానికి పిచ్చయ్య ధన్యవాదాలు తెలిపారు. ఆ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు జనార్ధన్ రాజు,చంద్రమోహన్, హరి కుమార చౌదరి, కృష్ణమూర్తి,,, ఆదిలక్ష్మి, ఉమ్మడి శ్రీనివాస చౌదరి, చప్పర్ల పకీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటీడీపీ కార్యనిర్వహణ కార్యదర్శి దస్తగిరి జన్మదిన వేడుకలు




**గిద్దలూరు పెన్ పవర్ జులై 6**

గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ఐటీడీపీ కార్యనిర్వహణ కార్యదర్శి దూదేకుల దస్తగిరి జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి దస్తగిరి తో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతానికి ఆయన అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. దస్తగిరి ఆయురారోగ్యాలతో, ఉండి ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, ఐటీడీపీ నాయకులు, కార్యకర్తలు, కార్యాలయ సిబ్బంది పాల్గొని దస్తగిరి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు

**సియస్ పురం పెన్ పవర్ జులై 6**

సి యస్ పురం లో సోమవారం రాష్ట్ర బిజెపి పార్టీ పిలుపు మేరకు 81 వ పోలింగ్ బూత్ పరిధిలో డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు మండల ప్రధానంగా బిజెపి ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర బిజెపి నాయకులు కొండిశెట్టి వెంకటరమణయ్య పాల్గొని మాట్లాడుతూ డాక్టర్ శ్యాం ప్రసాద్ నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి కేబినెట్ మినిస్టర్ పదవిని తృణపాయంగా వదిలేసి సిద్ధాంతం కోసం దేశం కోసం రాజకీయ పార్టీ స్థాపించి కాంగ్రెస్ ని నెహ్రూని ఎదిరించి చివరకు ఒకే దేశం ఒకే రాజ్యాంగం ఒకే జెండా అనే లక్ష్యంతో కాశ్మీర్ కోసం తన ప్రాణాలను దేశం కోసం బలిదానం చేశారని తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా



కార్యవర్గ సభ్యులు ఇండ్ల వెంకటసత్యం నాయకులు మాదినేని లక్ష్మణ్, జూజం చిన్న సుబ్బయ్య, రెబ్బ రాయుడు, కేసి రాయుడు, రెబ్బ చౌదయ్య, సంగిశెట్టి అనిల్, నరేష్ ,నారాయణ, శ్రీను, భారతి, పద్మ ,అనూష ,విజయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## చోరీలకు పాల్పడుతున్న వ్యక్తికి 4 నెలలు జైలు శిక్ష

**గిద్దలూరు పెన్ పవర్ జులై 6**

గిద్దలూరు మండలంలో చోరీలకు పాల్పడుతున్న వ్యక్తికి న్యాయమూర్తి భరత్ చంద్ర సోమవారం 4 నెలలు జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చారు. 2026 మే నెలలో 2 వాటర్ మోటర్లను ఒక కూలింగ్ బాక్సుని దొంగిలించిన మహమ్మద్ అల్తాఫ్ అనే వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. పూర్తి సాక్షాదారాలతో కోర్టులో ప్రవేశపెట్టగా న్యాయమూర్తి జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చారు.



# ఉచిత నేత్ర వైద్య శిబిరాల నిర్వహణ అభినందనీయం

## జిల్లా కలెక్టర్ రాజాబాబు





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు జూలై 06**

డాక్టర్ అగర్వాల్ కంటి ఆసుపత్రి యాజమాన్యం అందిస్తున్న ఉచిత సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అన్నారు. రెండు రోజులపాటు నిర్వహించేలా సోమవారం కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన ఉచిత కంటి పరీక్షల స్క్రీనింగ్ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా ఉచిత వైద్య శిబిరాలను తాము నిర్వహిస్తున్నామని, ఇందులో భాగంగా కలెక్టరేట్ లో కూడా ఏర్పాటు చేశామని నిర్వాహకులు తెలిపారు. ప్రజలకు, ఉద్యోగులకు ఉచితంగా కంటి పరీక్షలు చేస్తున్నామని వారు చెప్పారు. సర్జరీ అవసరమైన వారికి ఈ.హెచ్.ఎస్., ఇన్సూరెన్స్, టీపీఎస్, ఎన్టీఆర్ వైద్య సేవ పథకాల్లో నిర్వహిస్తున్నామని వివరించారు. వీరు అందిస్తున్న సేవలను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. తన కళ్ళకు కూడా పరీక్షలు చేయించుకున్నారు. జిల్లాలోని పాఠశాలల్లో కూడా ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి విద్యార్థులకు కళ్ళ పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పి.వెంకటరమణ, డిఎంహెచ్వో వెంకటేశ్వర్లు, అగర్వాల్ కంటి ఆసుపత్రి మేనేజర్ రజనీకాంత్, కంటి వైద్య నిపుణులు డాక్టర్ సాయి యశ్వంత్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పొదిలిలో పొగాకు రైతుల రాస్తారోకో



**పొదిలి, పెన్ పవర్, జూలై 6**

పొదిలిలో పొగాకు రైతులు ఆందోళన బాట పట్టారు. సోమవారం నాడు స్థానిక పొగాకు బోర్డులో వ్యాపారులు సిండికేట్ గా మారి, ధరల విషయంలో తమకు అన్యాయం చేస్తున్నారని రైతులు ఆరోపించారు. కనీస ధర కూడా లేకుండా పొగాకు కొనుగోలు చేసేందుకు వ్యాపారులు ప్రయత్నాలు చేయడం దురదృష్టకరమన్నారు. అయినప్పటికీ పొగాకు బోర్డ్ అధికారులు కూడా తమ విషయంలో న్యాయం చేయడం లేదని రైతులు ఆక్షేపించారు. అనంతరం రైతులు ప్రదర్శనగా వెళ్లి స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలోని రోడ్డుపై కూర్చొని తమ నిరసన వ్యక్తం చేశారు. రైతుల రాస్తారోకో వల్ల వాహనాల రాకపోకలు కొద్దిసేపు స్తంభించిపోయాయి. విషయం తెలుసుకున్న స్థానిక పోలీస్ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని రైతులకు నచ్చజెప్పి, తమ ఆందోళన విరమింప చేశారు.

# పారిశుధ్య కార్మికులకు జీతాలు చెల్లించాలి

**దొనకొండ జులై 6 పెన్ పవర్ :**

మండలం లోని మండల అభివృద్ధి కార్యాలయం నందు గ్రామ మేజర్ పంచాయతీ పారిశుద్ధ కార్మికులకు నాలుగైదు నెలల నుండి జీతాలు ఇవ్వలేదని సిఐటియు దొనకొండ మండల కన్వీనర్ చిరుపల్లి అంజయ్య ఆధ్వర్యంలో ఎంపీడీవో కి అర్జీ ఇవ్వడం జరిగింది. దొనకొండ గ్రామ మేజర్ పంచాయతీ నందు పంచాయతీ పారిశుద్ధ కార్మికులకు నాలుగు నెలలుగా స్వచ్ఛభారత్ కార్మికులకు జీతాలు రావడం లేదు. కార్మికులు ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతున్నారని అప్పులు ఇచ్చేవారు లేక తిండి కూడా ఇబ్బంది పడుతున్నారని గతంలో ఉన్న కార్యదర్శి జీతాలు విడుదల చేస్తానని చెప్పారు. కానీ జూన్ 30 తేదీన రిటైర్మెంట్ అయ్యారు. డిప్యూటీ ఎంపీడీవో దగ్గర ఆవేదన చెందారు. డిప్యూటీ ఎంపీడీవో 15 రోజుల్లో ఈ సమస్యకు పరిష్కారం చూపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐడి అధ్యక్షులు బిందెల బాల కోటయ్య ఉపాధ్యక్షులు లోకయ్య కొండా దాసు దాసు యోహాను ఓర్పు మరి రాణి మేరి తదితరులు పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.



# నేరాలను అదుపు చేయడంలో సీసీ కెమెరాలు కీలకం

## ఆర్టీసీ బస్టాండ్ లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పరిశీలించిన ఎస్పీ

**మార్కాపురం పెన్ పవర్ జూలై 6**

స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను సోమవారం మార్కాపురం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మార్కాపురం ఆర్టీసీ బస్టాండ్ ఆవరణతో పాటు పరిసర ప్రాంతాల్లో మొత్తం 16 హై-రిజల్యూషన్ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కెమెరాల ద్వారా బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో జరిగే బ్యాగుల దొంగతనాలు, ద్విచక్ర వాహనాల చోరీలు, మొబైల్ ఫోన్ చోరీలు తదితర నేరాలను వేగంగా గుర్తించి, నిందితులను గుర్తించడంతో పాటు దొంగిలించబడిన వస్తువులను రికవరీ చేయడంలో ఎంతో ఉపయోగపడతాయన్నారు. ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయడంతో పాటు నేరాల నియంత్రణ, నేరాల ఛేదనలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజలు కూడా తమ ఇళ్లు, వ్యాపార సంస్థలు, పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నేరాల నియంత్రణ, నేరస్తుల గుర్తింపు,



ప్రజల భద్రత కోసం సీసీ కెమెరా వ్యవస్థను సమర్థవంతంగా వినియోగించాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పద కదలికలు గుర్తించిన వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని, సీసీ కెమెరాల



పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవి నిరంతరం పనిచేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.మార్కాపురంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రత్యేక చొరవ చూపిన మార్కాపురం డీఎస్పీ యు. నాగరాజు, మార్కాపురం సీఐ అల్తాఫ్ హుసేన్, మార్కాపురం ఎస్ఐలను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# మహిళల భద్రత, సామాజిక రుగ్మతలపై ప్రత్యేక అవగాహన

## మెప్మా కార్యాలయంలో సదస్సు నిర్వహించిన అద్దంకి సీ.ఐ సుబ్బరాజు.



**అద్దంకి, ఆర్.సి(పెన్ పవర్) జూలై 06**

అద్దంకి పట్టణంలోని మెప్మా కార్యాలయంలో సోమవారం మహిళలు, అధికారులకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అద్దంకి టౌన్ సీ.ఐ సుబ్బరాజు ముఖ్య అతిథిగా హాజరై, ప్రస్తుత సమాజంలో జరుగుతున్న పలు నేరాలు, చట్టాలపై విస్తృత అవగాహన కల్పించారు.

**శక్తి యాప్, పోక్సో చట్టాలపై దిశానిర్దేశం..:** మహిళలు, యువతుల భద్రత కోసం పోలీసు శాఖ ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన 'శక్తి యాప్' వినియోగం, దాని ఆవశ్యకత గురించి సీ.ఐ సుబ్బరాజు వివరించారు. ఆపద సమయాల్లో ఈ యాప్ ఎలా ఉపయోగపడుతుందో మహిళలకు ప్రత్యక్షంగా తెలియజేశారు. అలాగే, చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టేందుకు ఉన్న కఠినమైన 'పోక్సో' చట్టం గురించి, సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సుదీర్ఘంగా వివరించారు.

**బాల్య వివాహాలు, గంజాయి నిర్మూలనకు సహకరించాలి.**

సమాజాన్ని పట్టిపీడిస్తున్న గంజాయి వంటి మత్తు పదార్థాల వాడకం వల్ల యువత భవిష్యత్తు ఎలా నాశనమవుతుందో సీఐ వివరించారు. చట్టవ్యతిరేకమైన గంజాయి విక్రయాలు, రవాణా ఎక్కడ జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అదేవిధంగా, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరించి, వాటిని అడ్డుకోవడంలో మహిళలు చురుకైన పాత్ర పోషించాలన్నారు. రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో మెప్మా అధికారులు, సిబ్బంది, స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చింతలపల్లి గ్రామానికి 30 వేల రూపాయల విలువచేసే వంట సామాగ్రి అందించిన మాజీ సైనికుడు పిట్టల నాగరాజు

## జడ్పిటిసి సారే వెంకట నాయుడు సమక్షంలో గ్రామ పెద్దలకు వస్తు సామాగ్రి అందజేత.

## తమ జేజనాయన స్వర్గీయపిట్టల చిన్నరామయ్య జ్ఞాపకార్థం వస్తు సామాగ్రిని అందజేసిన నాగరాజు.

**కొమరోలు పెన్ పవర్ జూలై 6**

కొమరోలు మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన మాజీ సైనికుడు పిట్టల నాగరాజు ఆ గ్రామంలోని ప్రజలకు వివాహాది శుభకార్యాలకు అవసరమైన 30 వేల రూపాయలు విలువగల వంట సామాగ్రిని కొనుగోలు చేసి సోమవారం గ్రామ పెద్దలకు అందజేసి తన జన్మభూమి అయిన చింతల పల్లె గ్రామం పై ఉన్న మమకారాన్ని చాటుకున్నారు. పిట్టల నాగరాజు ఆర్మీలో పనిచేసి పదవి విరమణ చేశారు. కాగా తన గ్రామంలో జరిగే వివాహాది శుభకార్యాలకు ప్రజలకు ఉపయోగపడే విధంగా 30 వేల రూపాయలు వెచ్చించి వంట సామాగ్రిని కొనుగోలు చేశారు. సోమవారం చింతలపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి ఆ గ్రామ వైసిపి సీనియర్ నాయకులు, కొమరోలు జడ్పిటిసి సభ్యులు సారే వెంకట నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆ కార్యక్రమంలో పిట్టల నాగరాజు తమ జేజనాయన స్వర్గీయ పిట్టల చినరామయ్య జ్ఞాపకార్థం అందజేసిన వంట సామాగ్రిని వెంకట నాయుడు చేతుల మీదుగా గ్రామస్తులకు అందజేశారు. చింతలపల్లి గ్రామంలోని పేద నిరుపేదలు వివాహాది శుభకార్యాలలో ఇబ్బందులు పడకూడదనే మంచి ఆలోచనతో నాగరాజు వంట సామాగ్రిని కొనుగోలు చేసి గ్రామ పెద్దలకు అందజేయడం హర్షనీయమని జడ్పిటిసి సభ్యులు వెంకట నాయుడు మాజీ సైనికుడు నాగరాజును అభినందించారు. పిట్టల నాగరాజును ఆదర్శంగా తీసుకొని గ్రామంలోని



యువకులు, సైనికు ఉద్యోగులు, మాజీ సైనికులు, ఉద్యోగులు గ్రామాభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని ఆయన కోరారు. ఆ కార్యక్రమంలో నాగరాజు మాట్లాడుతూ జన్మభూమి కన్నతల్లి లాంటిదని అలాంటి స్వగ్రామ రుణం తీర్చుకోలేనిదని అంటూ చింతలపల్లి గ్రామం తన అభివృద్ధి ఎంతగా దోహదపడిందో వివరించారు. ఆ కార్యక్రమంలో నాగరాజు కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని మాజీ సైనికుడు నాగరాజును అభినందించారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాల నిధులతో

# జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలి

## - జిల్లా కలెక్టర్ పి రాజాబాబు

## - వి బి జి రాంజీ పథకం నిధుల సద్వినియోగం పై సమీక్షా సమావేశం



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు జూలై 06**

కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పి. రాజాబాబు చెప్పారు. విబిజి రాంజీ పథకం కింద కేటాయించిన నిధులతో జిల్లాలో చేపట్టాల్సిన పనులపై సోమవారం ప్రకాశం భవనంలో ఆయన ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. జలధార – జలహారతి, పొలాలలో ఇంకుడు గుంటలు, పశువుల షెడ్లు, ఇళ్లల్లో మురుగునీరు ఇంకుడు గుంటలు, సేంద్రీయ నిల్వలు, పంచాయతీరాజ్ రోడ్లు, మ్యాజిక్ డ్రైనేజీలు, ఇళ్ళ నిర్మాణంలో 90 పని దినాలు, ఉద్యానవనం, అటవీ, ప్రభుత్వ విద్యాలయాల్లో నెట్ జీరో హెల్దీ క్యాంపస్ కార్యక్రమం కింద మొక్కలు నాటడం పై ఈ సందర్భంగా కలెక్టర్ చర్చించారు. విబిజి రాంజీ పథక నిధులతో క్షేత్రస్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలన్నారు. ముఖ్యంగా పాఠశాలలకు, నివాస కాలనీలకు, స్మశానాలకు రోడ్లు వేయటంపై దృష్టి పెట్టాలన్నారు. రైతులకు మరింత ఆదాయం వచ్చేలా అంతర పంటల సాగుకు అవసరమైన సహాయాన్ని ఈ పథకం కింద అందించాలన్నారు. పాఠశాలలు, బీచ్ లో మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. పల్లెనిద్ర కార్యక్రమంలో ప్రజలు ప్రస్తావించిన సమస్యల పరిష్కారానికి ఈ పథకం కింద అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు ఆయన దిశ నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో డ్వామా పిడి జోసఫ్ కుమార్, డీ.ఎఫ్.వో.లు రాజశేఖర్, వినోద్ కుమార్, వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్యశాఖ జేడీలు శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, డిపిఓ అనుపమ, జడ్పీ సీఈవో చిరంజీవి, పంచాయతీరాజ్ ఎస్.ఈ. అశోక్, డీఈవో రేణుక, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, భూగర్భ నీటి వనరుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసరావు, హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, ఉద్యాన శాఖ ఏడి గోపీచంద్, సెరికల్చర్ అధికారి సుజన్ కుమార్, ఆర్. డబ్ల్యు . ఎస్ .ఎస్ ఈ. నాగేశ్వరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మంత్రి గొట్టిపాటిని కలిసిన వైసిపి కుటుంబాలు





**పెన్ పవర్, సంతమాగులూరు, జూన్ 6**

సంతమాగులూరు మండలం, పుట్టావారిపాలెం క్యాంపు కార్యాలయంలో విద్యుత్ శాఖ మంత్రి శ్రీ గొట్టిపాటి రవికుమార్ ను అద్దంకి మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన జనరాజుపల్లి కోటేశ్వరరావు, దాసరి రామయ్య, పాలపర్తి సౌలు, జనరాజుపల్లి ఐజాక్, దాసరి ఆనందరావు కుటుంబాలు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి తమ సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఈ కుటుంబాల సభ్యులు మంత్రి గొట్టిపాటి రవికుమార్ నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేస్తూ, ప్రజా అభివృద్ధి మరియు సంక్షేమానికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు మద్దతు ప్రకటించారు.

# షేక్ ఇమామ్ సాహెబ్ మృతికి నివాళులర్పించిన అన్నా




**మార్కాపురం పెన్ పవర్ జూలై6**

స్థానిక పూలసుబ్బయ్య కాలనీకి చెందిన షేక్ ఇమామ్ సాహెబ్(74) అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందారు. విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజీ శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు ఇమామ్ సాహెబ్ పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నివాళులు అర్పించిన వారిలో వైఎస్ఆర్ సీపీ పట్టణ అధ్యక్షులు సలాం తోపాటు పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# పిడుగు సత్యనారాయణ దశ దిన ఖర్మ కార్యక్రమంలొ కదిరి పార్ధసారధి

**సి ఎస్ పురం, పెన్ పవర్ జూలై 6**

శీలంవారిపల్లి గ్రామానికి చెందిన పిడుగు సత్యనారాయణ దశ దిన ఖర్మ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలొ కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల సెక్రటరీ కరస్పాండంట్ కదిరి పార్ధసారథి పాల్గొని సత్యనారాయణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ కార్యక్రమం లొ పిడుగు హరి నారాయణ, ఇరగని చలపతి రావు, మునగల నారాయణ రెడ్డి, మూరం కాశిరెడ్డి,తికెణం లక్ష్మి నారాయణ,తదితరులు పాల్గొన్నారు.



# నాణ్యమైన విద్యుత్తును అందించడం లక్ష్యం

**- ఒంగోలు సబ్ డివిజన్ పరిధిలో 45 కోట్ల రూపాయలతో విద్యుత్ పనులు పూర్తి**

**- ఒంగోలు నగర సుందరీకరణలో భాగంగా 15 కోట్ల రూపాయలతో నూతన టవర్ల నిర్మాణం**

**- విద్యుత్ శాఖ ఒంగోలు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మాకినేని హరిబాబు**






**క్రైమ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు జూలై 06**

విద్యుత్ వినియోగదారులకు అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్తును అందించడమే లక్ష్యంగా ఆ శాఖ పనిచేస్తుందని ఏపీ సిపిడిసిఎల్ ఒంగోలు సబ్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మాకినేని హరిబాబు అన్నారు. సోమవారం విద్యుత్ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒంగోలు సబ్ డివిజన్ పరిధిలో 45 కోట్ల రూపాయలతో విద్యుత్ పనులు చేయడం జరిగిందన్నారు. ప్రధానంగా మూడు అంశాలపై విద్యుత్ శాఖ పనిచేస్తుందని.. సరైన వోల్టేజ్ తో విద్యుత్ సరఫరా చేయటం, విద్యుత్ సమస్య వచ్చినప్పుడు సిబ్బందికి అధికారులకు సమాచారం అందించటం అవసరమైతే 1 9 1 2 టోల్ ఫ్రీ ని కూడా ఉపయోగించుకోవాలని అన్నారు. ఒంగోలు నగరం సుందరీకరణలో భాగంగా 15 కోట్ల రూపాయలతో టవర్లు నిర్మాణం చేయడం జరుగుతుందని ఒకే పోల్స్ పై మూడు రకాల వైర్లను అమర్చి మెరుగైన విద్యుత్ ను వినియోగదారులకు అందించడంతో పాటుగా ఒక ప్రాంతంలో సమస్య వస్తే ఆ ప్రాంతంలో అంతరాయం లేకుండా విద్యుత్తును అందించేందుకు కూడా ఈ పోల్స్ ఉపయోగపడతాయని అన్నారు. ఎక్కడైనా విద్యుత్ సమస్య ఏర్పడితే వెంటనే విద్యుత్ అధికారులకు సమాచారం అందించాలని, ఇప్పటికే ఎన్నో విద్యుత్ స్తంభాలను మార్చామని అన్నారు. విద్యుత్ స్తంభం వలన సమస్య ఉండి స్తంభం మార్చాలంటే సమాచారం అందించాలని ఆయన కోరారు. ప్రధానమంత్రి సూర్యఘర్ పథకాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని తద్వారా డబ్బు మిగులుతో పాటు విద్యుత్ ఆదా అవుతుందని అన్నారు. పీఎం సూర్యగర్ పథకానికి ప్రభుత్వం రాయితీని అందిస్తుందని చెప్పారు. ఎస్సీ ఎస్టీలకు 200 యూనిట్లు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్తును అందిస్తుందని దానికి బదులుగా పూర్తి సబ్సిడీతో సోలార్ సిస్టం అమరుస్తున్నామని తెలిపారు. వ్యవసాయ కనెక్షన్లు ఇవ్వడానికి విద్యుత్ శాఖ సిద్ధంగా ఉందని దరఖాస్తు చేసుకున్న వెంటనే వారికి విద్యుత్ కనెక్షన్ మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. సిబ్బంది సహకారంతో ప్రమాదాల నివారణే లక్ష్యంగా కృషి చేస్తున్నామని చెప్పారు. విద్యుత్ వినియోగదారులు సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించి విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు. ముందుగా ఆయన ఛాంబర్ లో విద్యుత్ శాఖ అధికారులతో, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఒంగోలు ఏ.డి.ఈ. కే.వీ.పాండు రంగారావు, రూరల్ ఏ డి ఈ, ఏఈ లు, సీనియర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ముప్పాళ్ళలో యూరియా పంపిణీ



**పొన్నలూరు పెన్ పవర్ జులై 6**

మండలంలోని ముప్పాళ్ళ గ్రామంలో సోమవారం వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడు మన్నేం రమణయ్య ఆధ్వర్యంలో యూరియా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. రమణయ్య మాట్లాడుతూ యూరియా కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతుకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.ముందు ముందు రైతులు నానో ఏరియా నానో డిఏపి వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొండ్రగుంట శ్రీనివాసరావు, దేవరపల్లి వెంకటరామిరెడ్డి, డైరెక్టర్ చల్లా శ్రీనివాసరెడ్డి, కొండ్రగుంట నరసయ్య, దాసరి వెంకయ్య, ఎర్ర నరేంద్ర కుమార్, జి రమణారెడ్డి, కే మాధవరెడ్డి, మాల్యాద్రి, సీఈవో రవీంద్ర కుమార్, కే మాధవి తదితరులు పాల్గొన్నారు.

# దాతల సహకారం అభినందనీయం



**సి ఎస్ పురం, పెన్ పవర్ జూలై 6**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభివృద్ధికి తెలుగుదేశం పార్టీ నాయకులు జి వి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గుంటిమడుగు శ్రీనివాస వర్మ చేస్తున్న సేవలు అభినందనీయమని ఆనికాళ్లపల్లి ప్రధానోపాధ్యాయురాలు జె భారతి అన్నారు సోమవారం ఆనికాళ్లపల్లి ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు రాత పుస్తకాలు, ప్యాడ్లు , పలకలు, పెన్నులు జామెంట్రీ బాక్స్ లు, లేయన్స్ మొదలైనవి దాత శ్రీనివాస్ వర్మ అందజేశారు గత ఆరు సంవత్సరాలుగా శ్రీనివాస్ వర్మ విద్యార్థులకు విద్యాసామాగ్రి అందజేస్తున్నారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జె భారతి, ఉపాధ్యాయురాలు యన్.వి.ఎస్.వి అలేఖ్య, చైర్మన్ షేక్ అఫ్రోజ్, అంగన్వాడి కార్యకర్త షేక్ షహనాజ్ తదితరులు పాల్గొన్నారు.

# వధువును డాన్స్ చేయవద్దన్న వరుడు


**డాన్స్ చేయనందుకు పెళ్లి రద్దు చేసిన వధువు తండ్రి**

**గిద్దలూరు పెన్ పవర్ జులై 6**

కాసేపట్లో పెళ్లి కేరింతల నడుమ సాగుతున్న వధువు వరుల ఊరేగింపు అంతలో డాన్స్ విషయమై చిన్న వివాదం ఉత్సహం ఆవిరై వివాహం ఆగిపోయింది. ఈ ఉదంతం రాచర్ల మండలం లో చోటు చేసుకుంది. రాచర్ల మండలం చిన్నగానీపల్లి గ్రామానికి చెందిన యువకుడి వివాహాన్ని కంభం మండలం తురిమెల్ల గ్రామానికి చెందిన యువతి తో పెద్దలు నిర్ణయించారు. ఆదివారం ఉదయం వివాహ వేడుకకు ముహూర్తం పెట్టుకున్నారు.శనివారం రాత్రి వధువు తో పాటు కుటుంబ సభ్యులు చిన్నగానీపల్లి చేరుకున్నారు.కొంత సేపటికి వధువు వరులను అలంకరించిన వాహనం ఎక్కించి బంధువులు గ్రామంలో ఊరేగింపు ను తలపెట్టారు.ఇరు కుటుంబ సభ్యులు స్థానిక యువకులు డాన్సు లు చేస్తూ కేరింతలు కొడుతూ ముందుకు సాగుతున్నారు అంత లో వధువు వరులు డాన్స్ చేయాలని కొందరు కోరారు. అందుకు పెళ్లి కుమార్తె సిద్ధమైంది.పెళ్లికుమారుడు మాత్రం తాను డాన్స్ చేసేదే లేదని భీష్మించాడు. అంతటితో ఆగకుండా పెళ్లి కుమార్తె డాన్సు చేయటానికి వీలేదంటూ గట్టిగా మందలించారు.అలా కోప్పడటం తో వధువు తండ్రి కి నచ్చలేదు.పెళ్ళి కి ముందే ఇలా ఉంటే పెళ్లి అయ్యాక ఇంకెలా ఉంటుందో అని ఊహించి వెంటనే తన కుమార్తె ను వాహనం పై నుండి దించేశారు. పెళ్లి వద్దు గిల్లి వద్దు అంటూ అందరూ కలిసి సొంత ఊరు వెళ్లిపోయారు. పెళ్లి వేడుకలు నిలిచి పోవటం తో ఇరు వైపుల వారు కట్నం కానుకల లావాదేవీలు సెటిల్ చేసుకున్నారు. భారీగా ఖర్చు పెట్టిన వరుడి తరపు లబోదిబో అంటున్నారు. చిన్న విషయానికి వివాహ వేడుక రద్దు కావటం తో గ్రామస్తులు ఆశ్చర్య చకితులు అయ్యారు. సంబంధాల విషయం లో సర్దుకు పోవాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు.

# జిల్లా ఎస్పీ 'మీకోసం' కార్యక్రమంలో 85 ఫిర్యాదులు





**క్రైమ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు జూలై 06**

జిల్లా ప్రజల నుంచి వచ్చే వివిధ రకాల ఫిర్యాదులకు సత్వర పరిష్కారం అందించాలనే లక్ష్యంతో ప్రకాశం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు సోమవారం ఒంగోలులోని జిల్లా పోలీసు కార్యాలయంలో "మీకోసం" (పిజి ఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 85 ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో మహిళా పోలీసు స్టేషన్ డీఎస్పీ పి. శ్రీధర్.. పోలీసు అధికారులతో కలిసి జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలకు సంబంధించిన వ్రాతపూర్వక ఇచ్చిన అర్జీలను పోలీస్ అధికారులు స్వీకరించారు. ఫిర్యాదుల వివరాలను సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులకు తెలియజేసి, త్వరితగతిన చట్ట ప్రకారం విచారణ జరిపి భాదితులకు న్యాయం అందించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా సివిల్, భూ, ఆర్థిక తగాదాలు, చీటింగ్, అత్తరింటి వేదింపులు తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో దర్శి సీఐ రామారావు, ఒంగోలు రూరల్ సీఐ శేషగిరి రావు,గుడ్లూరు ఎస్సై కె.వెంకట్రావు, ప్యానెల్ అడ్వొకేట్ బి.బాలాజీ సింగ్, సమస్యల పరిష్కార వేదిక ఎస్సై యాసిన్, సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన ఆలయాలను దర్శించుకున్న మంత్రి గొట్టిపాటి.

**ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ప్రార్థన..**





**అద్దంకి, ఆర్.సి(పెన్ పవర్) జూలై 06:**

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి. రవికుమార్ సోమవారం అద్దంకి నియోజకవర్గ పరిధిలోని సంతమాగులూరు, జె.పంగులూరు మండలాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో నూతనంగా నిర్మించిన దేవాలయాలను ఆయన సందర్శించి, స్వామి, అమ్మవార్లకు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**మిన్నెకల్లులో శ్రీ నాగారపు ఎల్లమ్మ తల్లి ప్రతిష్ఠోత్సవం..**

సంతమాగులూరు మండలం, మిన్నెకల్లు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ నాగారపు ఎల్లమ్మ తల్లి దేవస్థాన ప్రతిష్ఠా మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి గొట్టిపాటి. రవికుమార్ హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న అనంతరం ఆయన మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సిరిసంపదలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మనసారా ప్రార్థించినట్లు తెలిపారు.

**జనకవరంలో రామలింగేశ్వర స్వామికి పూజలు..**

జె.పంగులూరు మండలం, జనకవరం గ్రామంలో నూతనంగా ప్రతిష్ఠించిన శ్రీ పార్వతీ సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానాన్ని మంత్రి గొట్టిపాటి సందర్శించారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం మరింత అభివృద్ధి చెందాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో ఉండాలని స్వామివారిని వేడుకున్నారు. మంత్రి వెంట ఆయా గ్రామాల స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైయస్సార్ జయంతిని వాడవాడలా జరపండి

**- బుర్రా మధుసూదన్ యాదవ్ పిలుపు**



**కందుకూరు పెన్ పవర్, జూలై 6:**

మాజీ ముఖ్యమంత్రి సంక్షేమ రథసారథి, జలయజ్ఞ సృష్టికర్త,పేదల పాలిట పెన్నిధి, స్వర్గీయ దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతిని కందుకూరు నియోజకవర్గంలో వాడవాడలా ఘనంగా నిర్వహించాలని వైయస్సార్ పార్టీ శ్రేణులకు మాజీ శాసనసభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఒక ప్రకటనలోతెలియజేశారు. జయంతి సందర్భంగా గ్రామాల్లో, పట్టణాల్లో,మండల కేంద్రాల్లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి స్వర్ణ యుగ పరిపాలనలో ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనారిటీ, పేద వర్గ ప్రజలు, మహిళలు సాధించిన అభివృద్ధి, సంక్షేమాన్ని గుర్తు చేసుకొని ఆ మహనీయునికి ఘనంగా నివాళులు అర్పించాలని తెలియజేశారు. పేద ప్రజలకు రాజ్యాంగం ప్రసాదించిన విద్య, వైద్యం అందాలని తను ముఖ్యమంత్రిగా పరిపాలన చేసిన కాలంలో ఆరోగ్యశ్రీ, రైతుకు ఉచిత కరెంటు, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ లాంటి పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిన మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. ఆయన జయంతి సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ విభాగాల అధ్యక్షులు, నాయకులు ,కార్యకర్తలు జగనన్న అభిమానులు అందరూ పాల్గొని వివిధ సేవా కార్యక్రమాలునిర్వహించాలని పిలుపునిచ్చారు. జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి మహానేతకు నివాళులు అర్పించాలి. దివ్యాంగులకు, పేదలకు, ఆసుపత్రులలో ఉన్న రోగులకు పాలు,పండ్లు, బ్రెడ్ పంపిణీ లాంటి పలుసేవా కార్యక్రమాలు నిర్వహించాలని, దివంగత మహానేత వైఎస్ఆర్ విగ్రహాలను శుభ్రపరిచి రంగులు వేసి పూలతో అలంకరించి ఘనంగా కార్యక్రమాలు జరపాలని తెలిపారు. దివంగత మహానేత రాజశేఖర్ రెడ్డి ఆశయాలను సాధనకై కృషి చేస్తున్న తనయుడు జగనన్నకు పార్టీ శ్రేణులు అండగా నిలబడాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

# నారాయణస్వామికి ఆదాయం రూ.5,35,457/- లు



**సి ఎస్ పురం, పెన్ పవర్ జూలై 6**

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం ఆదివారం ఆదాయం రూ.5,35,457/- లు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిక్కెట్లు అమ్మకం ద్వారా జమ రూ.1, 11,340/- లు, లడ్డు ప్రసాదం అమ్మకం ద్వారా రూ.30,080/- లు, శాశ్వత అన్నదాన పథకం నకు రూ,87,361/- లు, స్వామివారి పంచామృత అభిషేకమునకు రూ .33,096/- లు, మహా ప్రాకార నిర్మాణమునకు రూ.2,60,348/- లు, శ్రీ స్వామివారికి శ్రీపాద కానుకల ద్వారా రూ.13,232/- లు వచ్చినట్లు తెలిపారు మహాప్రాకార నిర్మాణమునకు నల్గొండ జిల్లా నల్గొండ వాస్తవ్యులు కుందూరు ఆదినారాయణ ధర్మపత్ని సరస్వతి కుమారుడు దుర్గాప్రసాద్ చౌదరి రూ.2,20,116/- లు వచ్చినట్లు తెలిపారు.

# దేశ సమగ్రతకు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జీవితం అంకితం -మాదినేని లక్ష్మణ్



**సి ఎస్ పురం, పెన్ పవర్ జూలై 6**

భారతీయ జనసంఘ వ్యవస్థాపకులు, మాజీ కేంద్రమంత్రి, గొప్ప జాతీయవాది డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి వేడుకలను మండలంలోని రేగుల చిలక గ్రామంలోని 95వ పోలింగ్ కేంద్రం పరిధిలో గల గణేష్ ని పల్లి లో సోమవారం ఘనంగా నిర్వహించారు. బీజేపీ సీనియర్ నాయకులు సాదు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర బీజేపీ మాజీ ఓబీసీ కార్యవర్గ సభ్యులు మాదినేని లక్ష్మణ్ హాజరై మాట్లాడుతూ, భారతదేశ సమగ్రత, సార్వభౌమత్వం, జాతీయత పరిరక్షణ కోసం తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయుడు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. దేశ ప్రయోజనాల కోసం ఎలాంటి రాజీ పడకుండా పనిచేసిన ధైర్యవంతుడైన నాయకుడిగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు.భారతీయ జనసంఘాన్ని స్థాపించి దేశంలో జాతీయవాద రాజకీయాలకు బలమైన పునాది వేసిన గొప్ప దార్శనికుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని పేర్కొన్నారు. "ఒకే దేశంలో రెండు రాజ్యాంగాలు, రెండు జెండాలు, రెండు ప్రధానులు ఉండకూడదు" అనే సిద్ధాంతంతో ఆయన చేసిన ఉద్యమం దేశ ఐక్యతకు మార్గదర్శకంగా నిలిచిందన్నారు. దేశ సమగ్రత కోసం పోరాడుతూ ప్రాణత్యాగం చేసిన మహనీయుడి సేవలను ప్రతి భారతీయుడు స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ కలలు కన్న బలమైన, సమైక్య భారత నిర్మాణ దిశగా ముందుకు సాగుతోందని ఆయన తెలిపారు. పార్టీ కార్యకర్తలు ముఖర్జీ ఆశయాలను గ్రామస్థాయి వరకు తీసుకువెళ్లి ప్రజలకు తెలియజేయాలని అన్నారు శ్యాం ప్రసాద్ ముఖర్జీ సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పెద్దిరెడ్డి రమణారెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు

**యూట్యూబర్ ప్రశ్నా రావణ్ పై రాచర్లలో జనసేన నాయకులు ఫిర్యాదు.**

**గిద్దలూరు పెన్ పవర్ ,జులై 6**

రాచర్ల పోలీస్ స్టేషన్ పరిధిలో యూట్యూబర్ ప్రశ్న రావణ్ పై రాచెర్ల జనసేన నాయకులు ఫిర్యాదు చేశారు.. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై సోషల్ మీడియా వేదికగా అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను రాచెర్ల ఎస్సై ఎం శివకు ఫిర్యాదు చేసినట్లుతెలిపారు.. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ ప్రశ్న రావణ్ మాట్లాడిన మాటలు పవన్ కళ్యాణ్ గౌరవానికి బంగం కలిగించేలా అసభ్యకరంగా విధంగా ఉన్నాయని ప్రశ్నా రావని పై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.ప్రశ్న రావణు పై ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్లో పిఠాపురం, గన్నవరం, మచిలీపట్నం పోలీస్ స్టేషన్లలో పలు కేసులు నమోదయ్యాయి. సమాజంలో ద్వేషాన్ని పెంచడం వంటి ఆరోపణలతో రాజా ద్రోహం కింద కూడా నమోదయింది....డిప్యూటీ సీఎం పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను గన్నవరం పోలీసులు అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టగా జులై 18 వరకు 14 రోజుల రిమాండ్ విధించింది. ఈ ఫిర్యాదు కార్యక్రమంలో రాచెర్ల జనసేన నాయకులు అలిశెట్టి వెంకటేశ్వర్లు, చిన్న, జనార్ధన్, రాజు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# బాయ్స్ హైస్కూల్‌ను సందర్శించిన డిప్యూటీ డిఈవో

**కందుకూరు పెన్ పవర్, జూలై 6:**

స్థానిక కందుకూరు బాయ్స్ హై స్కూల్‌ను డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ టి. రవి సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలోని విద్యా ప్రమాణాలు, వసతులు మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు.

**పదో తరగతి విద్యార్థులకు దిశా నిర్దేశం..:** ఈ సందర్భంగా రవి పదో తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. రాబోయే పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించడానికి విద్యార్థులు ఎలా చదవాలి, సమయాన్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలనే అంశాలపై పలు కీలక సూచనలు చేశారు. ప్రతి ఒక్కరూ లక్ష్యంతో చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.

**మధ్యాహ్న భోజనం పరిశీలన:** అనంతరం పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతను ఆయన స్వయంగా పరిశీలించారు. వంటగదిని, పరిసరాల పరిశుభ్రతను తనిఖీ చేసిన ఆయన, విద్యార్థులకు స్వయంగా వడ్డించారు. ఆ తర్వాత ఆహార





పదార్థాలను రుచి చూసి, భోజనం రుచిగా సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఎల్లప్పుడూ మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందించాలని వంట సిబ్బందికి, ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయ బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రకాశం జిల్లా నూతన డిపిఆర్ఓగా రవికుమార్



**కలెక్టరేట్ పెన్ పవర్, ఒంగోలు జూలై 06**

ప్రకాశం జిల్లా పౌర సంబంధాల అధికారి (డిపిఆర్ఓ) గా ఎస్. రవికుమార్ నియమితులయ్యారు. సోమవారం జిల్లా కలెక్టర్ పి. రాజాబాబును ఆయన ప్రకాశం భవనంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నెల్లూరులో డివిజనల్ పీఆర్వోగా బాధ్యతలు నిర్వహిస్తున్న రవికుమార్, ప్రమోషన్ పొంది డిపిఆర్ఓగా ప్రకాశం జిల్లాకు బదిలీ అయ్యారు. జిల్లాలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను మీడియా ద్వారా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కలెక్టర్ ఆయనకు సూచించారు. జిల్లా యంత్రాంగానికి, మీడియాకు మధ్య వారధిగా సమర్థంగా పనిచేస్తానని రవికుమార్ తెలిపారు. నూతన డిపిఆర్వోగా బాధ్యతలు స్వీకరించిన రవికుమార్ కు సమాచార, పౌర సంబంధాల శాఖ కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు.

# నూతన గృహ నిర్మాణాలకు దరఖాస్తులు ఆహ్వానం

**కలెక్టరేట్ పెన్ పవర్, ఒంగోలు జూలై 06**

ప్రధానమంత్రి ఆవాస్ యోజన– అర్బన్ పిఎంఏవై 2.0, క్రింద నూతన గృహాల నిర్మాణం కోసం దరఖాస్తులు ఈనెల 8వ తేదీ లోగా నిర్దేశిత పత్రాలతో దరఖాస్తులు సమర్పించాలని ఏపీ గృహనిర్మాణ శాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలియజేశారు. కార్పొరేషన్/మునిసిపలిటి/ నగర పంచాయతీ లలో సొంత పక్కా ఇల్లు లేని అర్హులైన కుటుంబాలకు గృహ సౌకర్యం కల్పించేందుకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ 2.0 పథకాన్ని అమలు చేస్తుందని తెలిపారు. ఒక్కొక్క ఇంటికి విలువ రూ.2.50 లక్షలు పూర్తి సబ్సిడితో ప్రభుత్వం మంజూరు చేస్తుందని పేర్కొన్నారు. ధరఖాస్తుదారులు / లబ్ధిదారులు పొజీషన్ సర్టిఫికేట్ / డికే పట్టా / రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నకలు,రేషన్ కార్డ్/రైస్ కార్డ్ నకలు,భార్యాభర్తల ఆధార్ కార్డులు నకలు, కాస్ట్ సర్టిఫికేట్ నకలు, (ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలు వారు మాత్రమే), ఆదాయం సర్టిఫికేట్ పత్రాలు అన్నీ (జెరాక్స్) సమర్పించాలని తెలిపారు. పై తెలిపిన పత్రాలను ఈనెల 8వ తేదీ లోపల సంబంధిత సహాయక ఇంజనీరు వారి కార్యాలయంలో సమర్పించాలని అధికారులు తెలిపారు.

# ప్రతి ఓటు కీలకం – పార్టీ శ్రేణికులకు ఎమ్మెల్యే దామచర్ల దిశా నిర్దేశం





**కల్చరల్ రిపోర్టర్, పెన్ పవర్ ఒంగోలు జూలై 06**

ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ శ్రేణులు సీరియస్ గా తీసుకుని ప్రతి ఓటును కాపాడాల్సిన బాధ్యత ను గుర్తెరగాలని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు తెలుగుదేశం పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. సోమవారం స్థానిక గుంటూరు రోడ్డు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 2,8,9,10 క్లస్టర్ ఇంచార్జ్ లు, డివిజన్ అధ్యక్షులు, బూత్ కన్వీనర్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దామచర్ల జనార్ధన్ రావు మాట్లాడుతూ బి ఎల్ ఓ లను సమన్వయం చేసుకుంటూ సర్ పై ఓటర్లకు ఉన్న అనుమానాలు నివృత్తి చేస్తూ ఏ ఒక్కరి ఓటు కూడా కోల్పోకుండా బిఎల్ఏ లు కృషి చేయాలని సూచించారు. మృతులు, డబుల్ ఎంట్రీలు, బోగస్ ఓట్లు ఉంటే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. జూలై 14 వ తేదీ లోపు ఈ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉన్నందున డివిజన్ లోని ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఏఎంసీ మాజీ చైర్మన్లు సింగరాజు రాంబాబు, కామేపల్లి శ్రీనివాసరావు, ఒంగోలు నగర టిడిపి అధ్యక్షులు బండారు మదన్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొమ్మూరి రవిచంద్ర, పల్లపోతు వెంకటేశ్వర్లు, కమ్మ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# 'సూక్తి శతకం' పద్యాల పోటీకి ఆహ్వానం

**ఒంగోలు కల్చరల్, పెన్ పవర్ జూలై 7**

కేంద్ర సాహిత్య అకాడమీ మధురకవి మల్లవరపు జాన్ శతజయంతి సాహిత్య సదస్సును జూలై 12న నిర్వహిస్తున్న సందర్భంగా జాన్ కవి పద్యాల పోటీకి ఆసక్తి కలిగిన విద్యార్థులను ఆహ్వానిస్తున్నట్టు జానుడి – సెంటర్ ఫర్ లిటరేచర్ అండ్ ఆర్ట్స్ అధ్యక్ష కార్యదర్శులు ఎద్దు విజయకుమార్, డాక్టర్ నూక తోటి రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పోటీలో పాల్గొనేవారు జాన్ కవి విరచిత' సూక్తి శతకం'లోని రెండు పద్యాలను రాగయుక్తంగా ఆలపించి, భావం చెప్పాల్సి ఉంటుందని వారు తెలిపారు. విజేతలకు నగదు బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలు బహుకరిస్తామని, జూలై 10 లోపు తమ పద్యాలను 9848187416 అనే నెంబర్ కు వాట్సప్ చేయాలని, 12వ తేదీ శతజయంతి సభలో బహుమతులు ప్రధానం చేస్తామని వారు తెలిపారు.

# సర్ వెరిఫికేషన్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి -తహసీల్దార్ కె. ధర్మతేజ



**సి ఎస్ పురం, పెన్ పవర్ జూలై 6**

మండలంలోని శీలంవారిపల్లి గ్రామంలోని 91వ పోలింగ్ కేంద్రంలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (సర్) వెరిఫికేషన్ ప్రక్రియను మండల తహసీల్దార్ కె. ధర్మతేజ సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన ఆయన అక్కడ ఏర్పాటు చేసిన ప్రత్యేక సిబ్బంది, బూత్ లెవల్ ఆఫీసర్ మాట్లాడి వెరిఫికేషన్ ప్రక్రియ పురోగతి, అందిన దరఖాస్తులు తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా తహసీల్దార్ కె. ధర్మతేజ మాట్లాడుతూ, ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం అత్యంత బాధ్యతాయుతమైన ప్రక్రియ అని అన్నారు. ఓటరు జాబితాలో ప్రతి అర్హత కలిగిన ఓటర్ల పేర్లు నమోదు చేయడంతో పాటు, అనర్హుల పేర్లను పూర్తిస్థాయి విచారణ అనంతరం మాత్రమే తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా క్షేత్రస్థాయిలో ఇంటింటికీ వెళ్లి వెరిఫికేషన్ నిర్వహించాలని, ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు సర్ వెరిఫికేషన్ ప్రక్రియలో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమాచారం అందిస్తూ సేవలందించాలని అన్నారు ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేస్తూ పారదర్శకంగా నిష్పక్షపాతంగా వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ మన్సూర్ భాష, బిఎల్ఓ అమృత, బిఎల్ఏ లు టి. లక్ష్మీనారాయణ, మునగల వెంకటనారాయణ, అంగన్వాడీ టీచర్ రఫీయా, కొట్టే ప్రసర్ణ, సుంకరి రత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొలతల ప్రకారమే వేతనాలు ఎంపీడీఓ శంకరరావు

**వలేటివారిపాలెం, పెన్ పవర్ జూలై 6**

వి బి జి రామ్ జి పథకంలో కొలతలు ప్రకారమే వేతనాలు ఉంటాయని ఎంపీడీఓ. వై.శంకరరావు అన్నారు.వలేటివారిపాలెం మండలంలో సోమవారం ఉదయం పోలినేనిపాలెం గ్రామంలో జరుగుతున్న వి బి జి రామ్ జి పనులను ఎంపీడీఓ వై. శంకరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీల హాజరును స్వయంగా పరిశీలించారు.ముందుగా ఎన్ ఎం ఎం ఎస్ యాప్ ద్వారా నమోదు అయిన కూలీల హాజరును క్షేత్రస్థాయిలో ఉన్న కూలీల సంఖ్యతో సరిచూశారు.పనిచేస్తున్న ఉపాధి హామీ శ్రామికులతో మాట్లాడి వారికి కల్పిస్తున్న సౌకర్యాల గురించి ఆరా తీసి కేంద్రప్రభుత్వ పథకాలు గురించి అవగాహన కల్పించారు.అనంతరం పనుల నాణ్యతను కొలతలను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలు అందరూ ప్రతిరోజూ ఉదయం 6. గంటలకు పనికి వచ్చి 4గంటలు పాటు పని చేసి వారికి కేటాయించిన పనిని పూర్తి చేయాలని తెలిపారు . ఉపాధి కూలీల కు ఉదయం 7.గంటల లోపు ఆన్లైన్ హాజరు పూర్తి చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్ లకు తెలియజేశారు . వీలైనంత ఎక్కువ మంది పనికి వచ్చేవిదంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఉపాధి శ్రామికులకు ప్రభుత్వం కల్పించే వసతులు కల్పించాలని తెలియజేశారు.పనిప్రదేశంలోనీరు, నీడ, ఓ ఆర్ ఎస్ ఫ్యాకెట్ లు




అందుబాటులో ఉంచడంతో పీల్డ్ అసిస్టెంట్ కంచర్ల మాదవ ను అభినందించారు. అనంతరం జెడ్ ఉప్పలపాడు గ్రామంలో జరుగుతున్న సర్ సర్వే డిజిటలైజేషన్ పనిని పరిశీలించి డిజిటలై జేషన్ పనిని వేగవంతం చేయాలని బిఎల్ఓ కు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టెక్నీకల్ అసిస్టెంట్ నరసింహులు,పీల్డ్ అసిస్టెంట్ కంచర్ల మాదవ తదితరులు పాల్గొన్నారు.

# నవోదయ విద్యాలయాలకు మొబైల్ డిస్పెన్సరీ వాహనాలు అందజేత

*– ఎంపీ ల్యాడ్స్ నిధులను కేటాయించిన ఎం పీ మాగుంట*


*– కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి డాక్టర్ స్వామి, ఎంపీ మాగుంట, జాయింట్ కలెక్టర్ కల్పన కుమారి,ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్ రావు, బి.ఎన్.విజయకుమార్, ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి*




**కలెక్టరేట్ పెన్ పవర్, ఒంగోలు జూలై 06**

ఒంగోలు కలెక్టర్ కాంప్లెక్స్ నందు జవహర్ నవోదయ విద్యాలయం, ఒంగోలు మార్కాపురం రెండు విద్యాలయాలకు మొబైల్ డిస్పెన్సరీ వాహనములను ఎం.పీ ల్యాడ్స్ నిధుల కింద ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసుల రెడ్డి అందజేశారు. ఒంగోలు, కాలుజువ్వలపాడు వారికీ రూ 7.25 లక్షలు చొప్పున విద్యాలయ వెహికల్ కోసం ఎం. పి. లాడ్స్ మంజూరు చేసి , ఒంగోలు జిల్లా కలెక్టరేట్ వారి కార్యాలయంలోని స్పందన హాల్ ముందు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పనకుమారి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు, కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి, సంతనూతలపాడు శాసనసభ్యులు బిన్ విజయ కుమార్ ల సమక్షంలో శ్రీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి రెండు విద్యాలయ వెహికల్స్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు జవహర్ నవోదయ విద్యాలయం ప్రిన్సిపాల్ సి. శివరాం, మార్కాపురం జవహర్ నవోదయ విద్యాలయం ప్రిన్సిపాల్ సీతామహాలక్ష్మీ, వైస్ ప్రిన్సిపాల్ ఎ. రఘు, ఒంగోలు జవహర్ నవోదయ విద్యాలయ ఆఫీస్ సూపరింటెండెంట్ (రిటైర్డ్ ) పి. మల్లికార్జున రావు, మార్కాపురం మార్కాపురం జవహర్ నవోదయ విద్యాలయ ఆఫీవ్ సూపరింటెండెంట్ ప్రసాద్, విద్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యాలయం సిబ్బంది ఎంపీ మాగుంట కు కృతజ్ఞతలు తెలిపారు.

# రమా మెలోడీస్ నిర్వహణలో అలరించిన సంగీత విభావరి






**కల్చరల్ రిపోర్టర్, పెన్ పవర్ ఒంగోలు జూలై 06**

అంబేద్కర్ పూలే కళావేదిక అధ్యక్షులు డి వెంకటేష్, బ్యాంక్ చంద్ర ఆధ్వర్యములో రమా మెలోడీస్ నిర్వహణలో ఆదివారం రాత్రి స్థానిక సి వి ఎన్ రీడింగ్ రూమ్ కళావేదికపై సీజన్ 12వ సంగీత విభావరి శ్రోతలను అలరించింది. కార్యక్రమానికి ముందుగా గాన గంధర్వ ఘంటసాల చిత్రపటానికి పూలమాలలు సమర్పించారు. ఆల్ ఇండియా కళారంగం ప్రకాశం జిల్లా అధ్యక్షురాలు డా. చల్లా నాగేశ్వరమ్మ ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో గాయకులు మొవ్వ నాగేశ్వరరావు, మహతి బాలాజీ, బుచ్చిబాబు, వెంకటేష్, యలమంద, విఎస్ బాలాజీ, చందు, గాయనీమణులు శైలజ (చిత్ర), సుహాసిని. మోహన లక్ష్మీ బషిరావున్నీస, షర్మిల, చాందినీలు ఆలపించిన గీతాల మాధుర్యానికి మేఘాలు సైతం పరవశించి చిరుజల్లులు కురిపించాయి. ఆ చల్లని వాతావరణములో మంద్రంగా సంగీత వాయిద్యాలతో జతకూడిన గాయకుల గాత్ర సౌరభం శ్రోతలు ఇంటికి చేరే వరకు వెంటాడుచునే ఉంది. ఈ సందర్భంగా మొవ్వ నాగేశ్వరరావు కు దుశ్శలువ కప్పి శతాబ్ధి గాయకుడు ఘంటసాల పాడిన పాటల పుస్తకమును బహుకరించారు. వలి సంగీత సహకారం సంగీత విభావరికి మరింత సొబగులు అద్దింది.

# ఊదరగుడి వారి ఓణీల వేడుకలోఎమ్మెల్యే విజయ్ కుమార్



**కల్చరల్ రిపోర్టర్, పెన్ పవర్ ఒంగోలు జూలై 06**

మద్దిపాడు మండల పరిధిలోని పెదకొత్తపల్లి అంజయ్య నగర్ లో ఊదరగుడి అర్చన ఓణీల వేడుక కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ఎమ్మెల్యే బిఎన్. విజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పోతినేని శ్రీనివాసరావు (పి.ఎస్.ఆర్ ), గట్టినేని అయ్యన్న, నల్లూరి శ్రీనివాసరావు, ఉప్పుగుండూరు నాగేశ్వరరావు, కాకి శైలజ, బొమ్మల చిరంజీవి, పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**– విద్యుత్ శాఖ ఒంగోలు డిఈఈ కేవీ పాండురంగారావు**

**క్రైమ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు జూలై 06**

విద్యుత్ లైన్స్ మరమ్మతుల దృష్ట్యా మంగళవారం భాగ్యనగర్ 3వ, 4వ లైన్లు, విజయనగర కాలనీలో ఉదయం 9 గంటల నుండీ మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని ఒంగోలు డిఈఈ కేవీ పాండురంగారావు ఒక ప్రకటనలో తెలియజేశారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com